18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 21 మార్చి 2025 | పేజీలు 9

## శ్రీసిటీ కంపెనీలకు ప్రతిష్టాత్మక సీఐఐ అవార్డులు

**తడ (శ్రీసిటీ), మేజర్‌న్యూస్:** పరిశ్రమల్లో అత్యున్నత భద్రతా ప్రమాణాలను పాటించిన శ్రీసిటీలోని మూడు పరిశ్రమలకు '2024 సిఐఐ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్స్' దక్కాయి. విశాఖపట్నం నోవోటెల్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ మాదిరెడ్డి ప్రతాప్ ఈ అవార్డులను అందచేశారు.




శ్రీసిటీకి చెందిన మొండెలెజ్ ఇండియా, కెలాగ్స్, డానియెలి కంపెనీలతో పాటు అదానీ పోర్ట్స్, రామ్కీ గ్రూప్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, కొరొమండల్ తదితర సంస్థలు కూడా ఈ పురస్కారాలను అందుకున్నాయి. ఇందులో మొండెలెజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇండస్ట్రియల్ సేఫ్టీ లీడర్‌షిప్ అవార్డ్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ విభాగంలో గోల్డ్ అవార్డుదక్కింది. 2024 సంవత్సరానికి బెస్ట్ సేఫ్టీ పర్ఫార్మర్‌గా

మిగతా 8లో

# గ్రావెల్ దందాకు అధికారులు గ్రీన్ సిగ్నల్

### పూల తోటలో ఆగని గ్రావెల్ మాఫియా
### పంట పొలాలు.. చెరువులను తలపిస్తున్నాయి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** అక్రమ రవాణాకు సంబంధిత అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అక్రమార్కులు చేసే దందాకి హద్దులు లేకుండా పోతున్నాయి. అక్రమంగా చేసే వ్యాపారాలను అడ్డుకోవాల్సిన అధికారులే అక్రమార్కులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి అక్రమ వ్యాపారానికి కాపాలగా ఉంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం పూల తోట గ్రామ సమీపంలోనీ ప్రభుత్వ అసైన్మెంట్ భూములలో ఉన్న ఎర్రబంగారాన్ని తవ్వి పక్క రాష్ట్రాలకు ఇష్టరాజ్యాంగా అధికారతాపం, అధికారుల అండదండలతో తరలిస్తున్నారు.



**పంట పొలాలను చెరువులగా మార్చేస్తున్నారు...** పచ్చగా పండే పంట పొలాలను భూ దళారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమార్కులకు అప్పగించడంతో మెట్ట ప్రాంతంలో ఉన్న ఈ ఎర్రబంగారాన్ని యంత్రాలతో తొవ్వేసి సూళ్లూరుపేట, తడ, తదితర ప్రాంతాలే కాకుండా పొరుగు రాష్ట్రం అయిన చెన్నైకి కూడా ఈ ఎర్ర బంగారాన్ని తరలిస్తున్నారు. ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు అందించిన ఈ భూములలో పంట సాగుకు బదులుగా గ్రావెల్‌ను అమ్మేయడంతో ఈ పంట పొలాలు చెరువులగా

మిగతా 2లో

# చిత్తూరు కార్పొరేషన్‌లో అవకతవకలు




### కమీషన్ల కోసం కక్కుర్తి...
### ఇంజనీరింగ్ విభాగంలో చేయి తడపకుంటే ఫైలు తడ బాటే....
### చేయి తడప లేకపోయినా వైసీపీ ఫైల్ రైట్ రైట్...
### పనుల్లో జాప్యం బేజారవుతున్న ప్రజలు
### పనులు చేసి బిల్లుల కోసం లబోదిబోమంటున్న కాంట్రాక్టర్లు
### సిబ్బంది కొరతే కారణమంటూ కుంటి సాకులు



**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మారి సుమారు ముప్పావు సంవత్సరం పైగా గడుస్తున్న కొన్ని ప్రభుత్వ శాఖలలో గత ప్రభుత్వ హయాంలో వైసిపి మద్దతు దారులుగా విధులు నిర్వహించిన వారే అదే సీట్లలో కొనసాగు తుండడంతో నేటికీ ఆయా కార్యాలయాల్లో వైసిపికి చెందిన పనులు చక చక సాగిపోతూ కూటమి పార్టీలకు చెందిన వారి పనులు మందకొడిగా సాగుతున్నాయి. అయితే వైసిపి పార్టీకి చెందిన అనుచరులు తమకు అధికారం బలం లేకపోయినా కార్యాలయంలో తమకు అనుకూలిస్తున్న సిబ్బందికి అర్థ బలంతో కరెన్సీ నోట్లను ఇచ్చి దర్జాగా తమ పనులు చెక్కదిద్ది పెట్టుకుని పోతున్నారు. అలాంటి శాఖల్లో చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం ఒకటి. ఈ విభాగంలో పనిచేస్తున్న కొంతమంది వైసీపీకి పహారా కాసిన సిబ్బంది నేటికీ కార్యాలయంలో అవకతవకలకు పాల్పడుతూ కమిషన్లకు కక్కుర్తి పడుతూ చిత్తూరు నగరపాలక కార్పొరేషన్నూ భ్రష్టు పట్టిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు ఎలాంటి పరిశీలనలు లేకుండా వారు ఎంత బిల్లు పెడితే అంత డబ్బులను నగరపాలక సంస్థ కార్పొరేషన్ ఖజానా నుండి అప్పనంగా అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి పనులు నాణ్యతతో పూర్తి అయినా వారికి

మిగతా 8లో

### పది పరీక్షా కేంద్రాలలో పేరుకే నిఘా..
# ఎక్కడా పని చేయని సీసీ కెమెరాలు

- రెండు సీసీ కెమెరాలు చోరీ
- 16 కేంద్రాలు బిగించారు కనెక్షన్ మరిచారు
- చోద్యం చూస్తున్న అధికారులు
- ఆవిరైన తల్లిదండ్రుల ఆశలు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో కాపీయింగ్ జరగకుండా ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు పని చేయడం లేదు. దీంతో రెండు సీసీ కెమెరాలు చోరీకి గురయ్యాయి. వివరాల్లోకి వెళితే తల్లి దండ్రులు, విద్యార్థుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రొంపిచెర్లమండలంలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో జోరుగా కాపీయింగ్ జరుగుతోందని, నిజంగా కష్టపడి చదువుతున్న విద్యార్థులకు న్యాయం జరగడంలేదని గత ఏడాది, ఈ సంవత్సరం విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రొంపిచెర్లలో 10పరీక్షలు జరుగుతున్న రొంపిచెర్ల బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖకమిషన్ డీఈఓను ఆదేశించారు. డీఈఓ అనంతపురంకు చెందిన ఒక కాంట్రాక్టర్‌కు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే బాధ్యత అప్పగించారు. కాంట్రాక్టర్ ఈనెల 12న రొంపిచెర్లలోని బాలుర ఉన్నత పాఠశాలలో 9, బాలికల ఉన్నత పాఠశాలలో 7 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే సీసీ కెమెరాలకు కనెక్షన్



మిగతా 2లో



## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లను కమిషనర్ ఎన్.మౌర్య గురువారం పరిశీలించారు. మామిడికాయల మండి నుండి అలిపిరి వరకు పారిశుద్ధ్య పనులను, బారికేడ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా చిన్న పొరపాట్లుకు తావులేకుండా ఆయా విభాగాలా అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. గురువారం రాత్రి 9.30 గంటలకు రేణిగుంట

మిగతా 2లో

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు సస్పెండ్

తిరుపతి జిల్లా డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్

8 లో



## రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.25 (శుక్రవారం)
సెహరి : 5.01 (శనివారం)

## ఆధ్యాత్మిక ఆత్మీయతకు ప్రతీక రంజాన్

**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరు దర్గా వీధిలో లయన్ షేక్ రియాజ్ అహ్మద్ సోదరులు షేక్ ఇలియాజ్ అహ్మద్,షేక్ హఫీజ్ అహ్మద్ లు ఆ పరిసర ప్రాంత పేద మహిళలకు 150 మందికి కాటన్ చీరలను తల్లి షేక్ ఖాదర్ ఉన్నీస బేగం జ్ఞాపకార్థం రంజాన్ మాస సందర్భంగా అందించామన్నారు. రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఆధ్యాత్మికత, దానధర్మాల మాసమే ఈ పవిత్ర రంజాన్ మాసమని తెలిపారు. ఈ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం సంతోషంగా ఆధ్యాత్మికత, దాతృత్వంతో దేవుడు నిర్దేశించిన విధముగా మెలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ నూర్ అహ్మద్, షేక్ చాంద్ భాషా, షేక్ హుస్సేన్, షేక్ కాలేశా పాల్గొని దువా నిర్వహించారు.




## అంగన్వాడీ కార్యకర్త శ్రీవాణీకి నివాళులు

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** మండలంలో అందరి మన్ననలు పొంది ఆత్మీయుల్ని సంపాదించుకున్న అంగన్వాడీ కార్యకర్త, పండరి భజన టీచర్ శ్రీవాణి (54) విధి వక్రీకరించి అసువులు బాయడం అత్యంత విషాదకరం. తన దగ్గర భజన తర్ఫీదు తీసుకున్న తీసుకుంటున్న చిన్నారులు సైతం కన్నీటి పర్యంతమయ్యారు. ఈమధ్య కాలంలో ఉన్న ఒక్కగానొక్క కొడుకు ప్రమాదంలో ప్రాణాలు పోవడం అందరినీ కలచివేసింది విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ పిచ్చాటూరు మండల కన్వీనర్ కె.వీ.చలపతి రాజు, సూరిబాబు రెడ్డి, వి.త్యాగరాజు, సుబ్రమణ్యం రెడ్డి, బాబు రెడ్డి తదితరులు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## శారీరక అభివృద్ధితో పిల్లల నైపుణ్యాలను పెంపొందించండి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** శారీరక అభివృద్ధితో పిల్లల నైపుణ్యాలను పెంపొందించాలని ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గురువారం పులిచెర్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని రొంపిచెర్లలలో సూపర్వైజర్ శిరీష ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు పోషన్ బీ- పడాయిబీ అనే కార్యక్రమాన్ని ఉర్దూ పాఠశాలలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో మిషన్- పోషణ్ 2.0 కార్యక్రమంలో భాగంగా పిల్లల శారీరక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. జాతీయ విద్యావిధానం 2020 కింద గుర్తింపబడిన పిల్లలను శారీరకంగా అభివృద్ధి చేయాలన్నారు. ఆరు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ సమగ్ర అభివృద్ధిని బాల్యవిద్యా నాణ్యతను మెరుగుపరిచే లక్ష్యంతో పోషణ బీ - పడాయి బీ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. అలాగే రొంపిచెర్ల మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ శిరీష మాట్లాడుతూ ఈ కార్యక్రమం పై అంగన్వాడీ టీచర్లకు మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ టీచర్లతో ఆదర్శ శీల, నవచేతన, పోషణ ట్రాకర్, ఫీడింగ్ పద్ధతులు, పోషక లోపాలతో సహా పోషకాహారం పై అవగాహనను కల్పించడం శిక్షణా కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, హెచ్ఎం ప్రకాష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇర్ఫాన్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీయు అధ్యాపకుడికి డాక్టరేట్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం ఏ రంగంపేట సమీపంలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో డేటా సైన్స్ విభాగం నందు అధ్యాపకుడుగా పనిచేస్తున్న పి.బాషాకు కెయల్ యూనివర్సిటీ డాక్టర్ ప్రధానం చేసింది. ఎహైబ్రిడ్ వాకింగ్ అసిస్టెంట్ సిస్టం పర్ ఫర్ విజువలి ఇన్ ఫైర్డ్ పీపుల్ త్రూ సెన్సార్ అండ్ ఐఓటి పీపుల్ టెక్నులజీస్ అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్‌డి పొందినట్లు చెప్పారు. బాషా శ్రీవిద్యానికేతన్‌లోనే చదివి ఇక్కడే అధ్యాపకుడిగా చేరి పీహెచ్‌డి పొందడం ఎంత గొప్ప విషయం అన్నారు. డాక్టర్ పొందిన భాషను ఎం బి యు ఛాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు,ప్రో ఛాన్సలర్ మంచు విష్ణు డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, ప్రో వోస్ట్ డాక్టర్ నాగరాజ రామారావు వైస్ ఛాన్సలర్ ప్రొ ఫొపసర్ కరుణా కరన్, రిజిస్టర్ డాక్టర్ సారథి,డిఎఫ్‌ఏరవిశంకర్,డీన్లు,అధ్యాపకులు అభినందించారు.



## మద్యం దుకాణాల వద్ద మద్యం సేవించడాన్ని అరికట్టాలి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తడ-శ్రీకాళహస్తి రోడ్‌లో ఉన్న మద్యం షాపుల వద్ద అనధికారికంగా ఏర్పాటు చేసిన మద్యం బార్లను తొలగించి అక్కడ మందుబాబులు మద్యం సేవించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తూ గురువారం సూళ్లూరుపేటలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలోని ఎస్సై సురేష్ బాబు గారికి సిపిఐ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని ఇచ్చారు. సిపిఐ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం కార్యదర్శి సి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తడ శ్రీకాళహస్తి రోడ్డులో వెలసి ఉన్న మద్యం దుకాణాల వద్ద అనధికారికంగా ఏర్పాటు చేసిన స్థావరాల్లో మద్యం సేవించిన మందు బాబులు అక్కడ వివాదాలకు పాల్పడు తూ చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు శాంతి భద్రతలకు బంగం చేస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్ర బాబు, పట్టణ సహాయ కార్యదర్శి సిహెచ్. బాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.



## గ్రావెల్ దందాకు అధికారులు గ్రీన్ సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

తలపిస్తున్నాయి. గ్రామస్థాయి నుండి చోటా నాయకుడు నుండి నియోజకవర్గ స్థాయిలో ఉన్న బడా నాయకుడు వరకు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలను ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వేస్తున్నారు. వీటిని అడ్డుకోవాల్సిన అధికారులే వారికి అండగా నిలిచి అడ్డుకుంటున్న స్థానికులపై బెదిరింపులు చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

**గ్రావెల్ తరలించడానికి రీచ్‌లు ఎక్కడ ? నిబంధనలేవీ...** గ్రావులను తరలించాలంటే ప్రభుత్వం నుండి అనుమతులు కచ్చితంగా తీసుకోవాలి. దీనికి తోడు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి గ్రావుల్ తరలించడానికి ప్రభుత్వానికి రాయల్టీ కట్టాలి. కానీ దొరవారి సత్రం మండలంలో మాత్రం ఎలాంటి అనుమతులు లేవు, ఎలాంటి రాయల్ టీలు లేవు. ఈ అక్రమార్కులు చేసేదే చట్టం న్యాయంల అనిపిస్తుంది.



## పది పరీక్షా కేంద్రాలలో పేరుకే నిఘా.. ఎక్కడా పని చేయని సీసీ కెమెరాలు

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వలేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చెబుతున్నారు. మంగళవారం రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో వరండాలో ఏర్పాటు చేసిన రెండు సీసీ కెమెరాలు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీంతో బాలుర పాఠశాల ఉపాధ్యాయుల బృందం రొంపిచెర్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే పాఠశాలలో రాత్రి పూట అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పలుసార్లు ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. నిజమైన విద్యార్థులకు న్యాయం జరగాలనే తల్లిదండ్రుల ఆశలు ఆవిరిగా మిగిలిపోయాయి.



సీసీ కెమెరాల నిఘా నీడలో పరీక్షలు జరుగుతాయని తల్లిదండ్రులు అందరు భావించారు. అయితే నిఘా జాడ అడ్రస్ లేకపోవడంతో పలు విమర్శలు వెల్లువెరుస్తున్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వలనే ఇలా జరిగిందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీసు, విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని సీసీ కెమెరాలు కనెక్షన్ ఇచ్చి, చోరీ కి గురైన సీసీ కెమెరాల నిందితులను అరెస్టు చేసి మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ మౌర్య

(మొదటిపేజీ తరువాయి)

విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన తిరుమలకు వెళ్తారని ఆయా మార్గాల్లో పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. రోడ్లపై న గుంతలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లు వంటి వాలి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుగు ప్రయాణం అవుతారని, అప్పటి వరకు వారి వారికి కేటాయించిన విధులు చిత్తశుద్ధితో నిర్వహించాలని అధికారులకు సూచించారు. కమిషనర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.



## వైభవంగా పుష్ప పల్లకిపై కోదండరామస్వామి

**శాంతిపురం మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరులో వెలిసిన కోదండ రామస్వాముల వారి వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా గురువారం పుష్ప పల్లకిపై కోదండరామ స్వామి పాంచరాత్ర ఆగమశాస్త్ర రీతిగా దేవాలయ వంశపారంపర్య ఆగమ శాస్త్ర నిపుణ అర్చకులచే విశేషఅలంకారంలో రాళ్ళబూదుగూరు గ్రామ పుర వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలలో ఈ రోజు పుష్ప పల్లక్కి అంగరంగ వైభోగంగా నిర్వహించబడింది. ఈ ఉత్సవంలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, అన్నదానం, నయ్యండి, బాణవేడుకలు, ఆర్కెస్ట్రా కార్యక్రమాలు నిర్వహించారు. ఈరోజు ఉభయ దారులుగా అర్చనా గ్రానైట్స్, హిల్ స్టోన్ గ్రానైట్స్, ఎ అండ్ ఎన్ కో గ్రానైట్స్, జి మురుగన్ కే జి ఎఫ్, రూపేష్ లక్ష్మీపురం, వివేక్, తిరుమల గ్రానైట్స్, సాయి గ్రానైట్, మాజీ వైస్ ఎంపీపీ నందిగం ఉదయ్ కుమార్, మురిసనపల్లి చిన్నప్ప స్వామి రథోత్సవాన్ని సహకారం అందించారు. అన్న ప్రసాదానికి దాతలుగా సిఎన్ చెంగారెడ్డి, ఆర్ఏఎన్ వేణు, కే శ్రీనివాసులు రాళ్ళబూదుగూరు, రాజప్ప బండతిప్పనపల్లి వారు, శెట్టిగానికురుకూరు గొల్లపల్లి గ్రామస్తుల చే పచ్చిగెరిగ నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది బందోబస్తు కల్పించారు. వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం తీర్థప్రసాదాలు స్వామివారి దర్శనం కల్పించారు.



## ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన టీడీపీ నాయకులు

**కోట, మేజర్‌న్యూస్:** తాడేపల్లి సచివాలయంలో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కోట మండలం, కోట పట్టణ ప్రజా సమస్యలను గురువారం సంబంధిత మంత్రులు, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, వెంకన్నపాలెం సర్పంచ్ కోకుల్ల మధు యాదవ్, కోట బిట్ 1 ఎంపీటీసీ సభ్యులు దారా సురేష్, కోట ఎంపీటీసీ సభ్యులు షేక్ షంషుద్దీన్ తదితరులు ఉన్నారు.



## తల్లిదండ్రుల శుభ స్వీకరణలో చల్లా బాబు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు మైనార్టీ ఉపాధ్యక్షుడు సద్దాం హుస్సేన్ తల్లిదండ్రుల శుభస్వీకరణ కార్యక్రమంనకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి గురువారం హాజరయ్యారు. పట్టణానికి విచ్చేసిన ఆయనను పట్టణ ప్రజలు కలిసి తమ ప్రాంతంలో తాగునీటి సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మాట్లాడుతూ త్వరలోనే తాగునీటి సమస్యను తీరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు మాధవరెడ్డి సివిరెడ్డి పోలీస్ గిరి, క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ రాంబాబు, హరి, మహేంద్రా, భీమ గాని పల్లి రమణ, పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ కుటుంబానికి మాజీ ఉప ముఖ్యమంత్రి పరామర్శ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కొల్లాగుంట దళితవాడలో మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం కొద్దిరోజుల క్రితం మృతి చెందగా గురువారం మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కొల్లాగుంట గ్రామానికి చేరుకుని సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని అన్ని రకాల ఆదుకుంటామని, ప్రస్తుతం కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, ఎక్స సర్పంచ్ ముని కృష్ణ కో ఆప్షన్ నెంబర్ ఢిల్లీ, సర్పంచ్ గాంధీ, నాయకులు సర్వేశ్వర్ రెడ్డి, నంద, సుబ్బాయ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## పరీక్షలకు 18 మంది విద్యార్థులు హాజరు: ఆర్ఐఓ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర పబ్లిక్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయని, పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 18 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్.ఐ. ఓ జీ.వి.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 01 జనరల్ కేంద్రము లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మోడ్రెన్ లాంగ్వేజ్ పేపర్ జియోగ్రఫీ పేపర్ పరీక్ష జరిగాయి. ఈ పరీక్షకు జనరల్ 18 మంది మొత్తం 18 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. పరీక్షా కేంద్రాలలో త్రాగు నీటి వసతి, పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షణ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని ఆర్.ఐ. ఓ ఆ ప్రకటనలో తెలిపారు.

## రాజనేనిచే చలివేంద్రాలు ప్రారంభం

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చిల్లకూరులోని పోలీస్ స్టేషన్, వరగలి క్రాస్ రోడ్డు, గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, పాత బస్టాండ్, కోర్టు సెంటర్ ప్రాంతాలలో మజ్జిగ, మంచి నీటి చలి వేంద్రాలను ప్రారంభించారు. గురువారం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో కార్యదర్శి రామానాయుడు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా చిల్లకూరు, గూడూరు పట్టణ ప్రాంతాల్లో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చలివేంద్రాలను రెండు నెలల పాటు నిర్విరామంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో చిల్లకూరు ఎస్సై సురేష్ బాబు, ఆర్టీసీ డి.ఎం. వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు బాబు, భాస్కర్ పాల్గొన్నారు.



## అమ్మవారికి మంగళసూత్రం

**గూడూరు, మేజర్‌న్యూస్:** తమ్మినపట్నం గ్రామంలో వెలిసియున సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత కోదండరామస్వామి దేవస్థానంలో సీతమ్మ వారు తమ్మినపట్నం గ్రామవాస్తవ్యులు ముత్యాల రఘు రామయ్య వెంకటసుబ్బమ్మ కుమార్తెలు, అల్లుళ్లు కరణం మాల్యాద్రి-శ్రీవాణి, వడ్డాది దుర్గాప్రసాద్-కుసుమ కుమారి 80వేల రూపాయలు విలువ చేసే మంగళసూత్రాణి ఆలయ కార్యనిర్వాహనాధికారి గిరికృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సతీష్ యాదవ్ అందచేశారు.



## విద్యార్థినికి ఆర్థిక చేయూత

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలోని పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కాలా చండీశ్వరి అనే విద్యార్థినికి కోన చంద్రమౌళి,హైమావతి దంపతుల సౌజన్యంతో వాకాడు సొసైటీ మాజీ చైర్మన్ కొడవలూరు దామోదరరెడ్డి, శ్రీరామసేన అధ్యక్షుడు హరీష్ రెడ్డిల చేతుల మీదుగా 3వేల రూపాయల ఆర్థిక చేయూతను అందించారు. కొడవలురు దామోదరరెడ్డి మాట్లాడుతూ ప్రతిభావంతురాలై ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినికి ప్రోత్సాహకం ఇవ్వడం చాలా సంతోషమని ఇదే విధంగా మన ముందు సీతారామధార్మిక సేవా సంస్థ మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు జరిపించాలని అన్నారు సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతో ఇటువంటి కార్యక్రమాలు చేయగలుగుతున్నామని, దాతలకు సహాయ సహకారాలతో మరెన్నో కార్యక్రమాలు చేయడానికి తమ సంస్థ ప్రతినిధులు అందరం సిద్ధంగా ఉన్నామన్నారు కార్యక్రమంలో హరీష్ రెడ్డి,వినయ్, నరేంద్ర రెడ్డి, వంశీ పాల్గొన్నారు.



## గేట్‌లో ఎన్.బి.కె.ఆర్ విద్యార్థుల ప్రతిభ



**కోట, మేజర్‌న్యూస్:** దేశంలోని ఐఐటీలు, పలు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఎంటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ 2025 ఫలితాల్లో కోట మండలం విద్యానగర్‌లోని ఎన్.బి.కె.ఆర్ మెకానికల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. నాల్గవ సంవత్సరం చదువుతున్న వడ్లపూడి దినేష్. చింతమాను మహేష్ గేట్ ప్రొడక్షన్ ఇంజనీరింగ్ పేపర్‌లో వరుసగా జాతీయస్థాయి లో 309, 597వ ర్యాంకులను, గేట్ పేపర్‌లో కురువ అశోక్ జాతీయ స్థాయిలో 939 ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి విజయకుమార్ రెడ్డి తెలియజేశారు. అలాగే మెకానికల్ ఇంజనీరింగ్ పేపర్‌లో చింతమాను మహేష్, కురువ అశోక్ 5061, 6790 ర్యాంక్లను సాధించినారు. అధ్యాపకుల ఉత్తమ బోధన ద్వారా గత సంవత్సరం మెకానికల్ విద్యార్థులు గేట్‌లో రెండు ర్యాంకులు (484, 6425), ఈ ఏడాది ఐదు ర్యాంకులు సాధించారని తెలియజేశారు. విభాగాధిపతి డాక్టర్ సి .హెచ్. ఆర్. విక్రమ్ కుమార్ మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో రెండవ సంవత్సరం నుంచి గేట్ ఎగ్జామ్స్‌పై అవగాహన కల్పించి డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామని తెలియజేశారు. ర్యాంకులను సాధించిన విద్యార్థులను, వారికి గేట్ పరీక్ష యందు తర్ఫీదు ఇచ్చిన అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్ కుమార్ అభినందించారు.

## 27 నుండి ఏప్రిల్ 4వరకు కోదండ రామస్వామివారి బ్రహ్మోత్సవాలు

**మార్చి 25న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**
**మార్చి 26న అంకురార్పణ**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 27 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో మార్చి 25న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 26న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. వాహన సేవలు ప్రతిరోజు ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 8:30 గంటల వరకు నిర్వహిస్తారు. 27న ఉదయం ధ్వజారోహణం (ఉదయం 9.15 నుండి 9.30 గంటల వరకు) రాత్రి పెద్దశేష వాహనం, 28న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి - హంస వాహనం, 29న ఉదయం సింహ వాహనం, రాత్రి - ముత్యపుపందిరి వాహనం. 30న ఉదయం కల్పవృక్ష వాహనం రాత్రి సర్వభూపాల వాహనం, 31న ఉదయం పల్లకీ ఉత్సవం రాత్రి గరుడ వాహనం ఏప్రిల్ 1న ఉదయం హనుమంత వాహనం రాత్రి గజ వాహనం, 2న ఉదయం సూర్యప్రభ వాహనం రాత్రి - చంద్రప్రభ వాహనం, 3న ఉదయం రథోత్సవం రాత్రి అశ్వవాహనం, 4న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం సేవలు నిర్వహిస్తారు.

## పక్కాగృహ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో పక్కా గృహ నిర్మాణాలు చేపట్టిన ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు స్థానిక గృహ నిర్మాణ శాఖ ఏఈ పృథ్వీ గురువారం పేర్కొన్నారు. ఏఈ పృథ్వీ మాట్లాడుతూ గృహ నిర్మాణం చేపట్టిన ఎస్సీ బీసీ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 5 టీవీ0 వేలు, ఎస్టిలకు ఒక్కొక్కరికి 75 వేలును ప్రభుత్వం అదనంగా మంజూరు చేస్తుందన్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పక్కా గృహాలకు ప్రభుత్వం ఒక లక్ష 80వేల రూపాయలను విడుదల చేసిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయం దీనికి అదనమన్నారు. మండలంలోని ఎస్సీ 289 మందికి, ఎస్టి 16 మందికి, బిసి 66 మందికి మొత్తం 371 మంది లబ్ధిదారులకు గాను 2.10 కోట్లు రూపాయలు ఈ అదనపు సాయం వస్తుందని చెప్పారు. ప్రభుత్వం సాయం అందిన గృహాలన్నిటిని మే నెల ఆఖరికి పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ అదనపు ఆర్థిక సాయం సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధిదారులు పక్క గుహ నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా నూతన గృహాలు నిర్మించుకోవాలనుకున్న లబ్ధిదారులు మీ ప్రాంతాల్లోనే గ్రామ సచివాలయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు ,బ్యాంకు పాస్బుక్, కుల ధృవీకరణ పత్రం, సొంత స్థలం ఉన్న లబ్ధిదారులు జిరాక్స్ సమర్పించి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. మరింత వివరాలకు వెదురుకుప్పంలో గల గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటామని పాతగృహ నిర్మాణం ఏదైనా బిల్లులు పెండింగ్లో ఉంటే వచ్చి పూర్తి వివరాలు తెలపాలని సూచించారు.



## రేషన్ పొందాలంటే ఈ కేవైసీ తప్పనిసరి : తహసీల్దార్

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రేషన్ సరుకులు పొందాలంటే ఈకేవైసీ తప్పనిసరి అని రామచంద్రాపురం మండల తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ కార్డులో ఉండే సభ్యులందరూ ఈ కేవైసీ చేసుకోవాలన్నారు. ఇప్పటికే కేవైసీ చేసుకున్న వారు అవసరం లేదని ఎవరైతే చేసుకోకుండా ఉంటారు వారందరూ తప్పనిసరిగా వారి రేషన్ షాప్ నందు ఈనెల 31వ తేదీ లోపల ఈ కేవైసీ చేసుకోవాలన్నారు. ఈకేవైసీ చేసుకొని ఎడల ఏప్రిల్ ఒకటో తేదీ నుండి వారికి దేశం సరుకులు ఇవ్వబడుతున్నారు. ఎవరు చేసుకోవాలో వారి యొక్క పేర్లను వారి సంబంధిత పంచాయితీ రెవెన్యూ శాఖ సమాచారం అందించాలన్నారు.



## శాసనసభ కమిటీ ఆన్ పిటిషన్స్ సభ్యులుగా ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ "కమిటీ ఆన్ పిటిషన్స్" లో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో వివిధ కమిటీలను ఏర్పాటు చేస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణమరాజు చైర్మన్ గా "కమిటీ ఆన్ పిటిషన్స్" ఏర్పాటు చేశారు. ఇందులో సభ్యులుగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో పాటు మరో ఐదుగురు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, స్పీకర్, శాసనసభ్యులకు అందిన ఫిర్యాదులపై జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారు. 2025-26 సంవత్సరానికి కమిటీని ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శాసనసభ కమిటీ సభ్యులుగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, స్పీకర్ అయ్యన్నపాత్రుడు కి, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుకి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి ఏమి చర్యలు తీసుకున్నారు? : ఎంపీ గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి లోక్‌సభ నియోజకవర్గ పరిదిలో ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థల పథకం (పిఎంఎఫ్ఎంఈ) అమలుపై గురువారం పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి ప్రశ్నించారు. ఈ పథకం అమలు స్థితి, లబ్ధిదారుల వివరాలు, మహిళలు, అణగారిన వర్గాలకు చెందిన సూక్ష్మ ఆహార పరిశ్రమలకు తీసుకున్న చర్యలు ఏంటి, అమలులో ఎదురైన సవాళ్లు, పరిష్కార చర్యలు, లబ్ధిదారులకు ఆర్థిక సహాయం, శిక్షణ, మౌలిక సదుపాయాల వివరాలు, ఆహార ప్రాసెసింగ్ రంగ వృద్ధికి రూపొం దించిన భవిష్యత్ ప్రణాళికలు వివరాలు తెలుపగలరు అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆహార ప్రాసె సింగ్ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రవ్నీత్‌సింగ్ సమాధానం ఇచ్చారు. సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల పోటీ శక్తిని పెంచడం, అసంఘటిత రంగాన్ని పటిష్టంగా మార్చి సంస్థీకృత రంగంగా అభివృద్ధి చేయడం, మహిళలు, ప్రాంతీయ వర్గాలు, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులను ప్రోత్సహించడం ఈ పథకం లక్ష్యమని తెలిపారు. ఈ పథకం 2020-21 నుండి 2025-26 వరకు అమలులో ఉండే విధంగా రూ. 10 వేల కోట్ల వ్యయంతో రూపొందించారని తెలిపారు. తిరుపతి నియోజకవర్గంలో అమలు వివరాల గూర్చి వివరిస్తూ మొత్తం 248 మంది లబ్ధిదారులుగా ఉన్నారని అందుకుగాను రూ. 8.09 కోట్లు సబ్సిడీ రుణాలు మంజూరు చేశారని తెలిపారు. అలాగే 1959 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 7.53 కోట్లు మూలధన సహాయం, ఐఐటి తిరుపతిలో ఒక ఇంక్యుబేషన్ సెంటర్‌కు రూ. 2.60 కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. నైపుణ్య శిక్షణలో బాగంగా 190 మంది లబ్ధిదా



రులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలు, పత్రికా ప్రకటనలు, జిల్లా, బ్లాక్ స్థాయిలో వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యక్తిగత సూక్ష్మ పరిశ్రమలకు 35% మూలధన సబ్సిడీ (గరిష్టంగా రూ. 10 లక్షలు), స్వయం సహాయ గ్రూపుల విషయానికి వస్తే ప్రతి సభ్యునికి వర్కింగ్ క్యాపిటల్, చిన్న సాధనాల కొనుగోలు కోసం రూ. 40 వేలు, గరిష్టంగా ప్రతి స్వయం సహాయక సంఘానికి రూ. 4 లక్షలు ఇస్తున్నారని తెలిపారు. ఉమ్మడి మౌలిక సదుపాయాల కల్పనకు 35% మూలధన సబ్సిడీ (గరిష్టంగా రూ. 3 కోట్లు), రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, అర్హులని తెలిపారు. బ్రాండింగ్, మార్కెటింగ్ కోసం మద్దతు ఇవ్వడంలో బాగంగా 50% సబ్సిడీ అందిస్తారని అన్నారు.

# నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే కిలివేటి విజిటింగ్ ప్రొఫెసర్

### - మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం

సూళ్లూరుపేట, మేజర్ న్యూస్: సూళ్లూరుపేట నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఎప్పుడో ఒకసారి నెల్లూరు నుంచి వచ్చి విజిటింగ్ ప్రొఫసర్ లా వచ్చి పోతున్నారని, అటువంటి నాయుకునిసి మా ప్రజా నాయుకుడు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ని విమర్శించే హక్కు లేదని మాజీ పార్ల మెంట్ సభ్యులు తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జీ నెలవల సుబ్రమణ్యం విమర్శించారు. గురవారం సూళ్ళూరుపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లోవిలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న పథకాలను గురించి విముర్శించడం మంచిది కాదన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొకటి గా అమలు చేస్తూ ఇటు అభివృద్ధి అటు సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన చేస్తుంటే ఓర్వలేక నాయుడు పేటలో, సూళ్లూరుపేట లో ప్రస్ మీట్ పెట్టి చెప్పడం సిగ్గుచేటన్నారు. వాళ్ళ నాయుకుడు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి 10 లక్షల కోట్లు అప్పు చేసి పోయారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిల్లో జగన్ మోహన్ రెడ్డి అమ్మ ఒడి పేరుతో 18 వేలు చెప్పి ఇచ్చింది. 13 వేలు అని అన్నారు. మా నాయుకుడు ఇచ్చిన సూపర్ 6 పథకాలలో భాగంగా మహిళలకు 3 గ్యాస్ సిలెండర్లు, వృద్దులకు4 వేలు ఇవ్వడం జరుగు తుందని అన్నారు. అంతే కాకుండ ఉద్యోగస్తుల కు ప్రతి నెల 1వ తేదీన చెల్లించడం జరుగుతుందన్నూరు అదే విధంగా సూళ్లూరుపేట ఎమ్మె ల్యే నియోజక వర్గం అభివృద్ధి కోసం అసెంబ్లీ లో మాట్లాడి సూళ్లూరుపేట, నాయుడు పేటకు 4 కోట్లు అదే విధంగా నా బార్డు క్రింద 15 కోట్లు మంజూరు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. మా నాయకుడు ఇచ్చిన హామిలో భాగంగా తల్లి కి వందనం ఇంట్లో ఎంత మంది విద్యార్థు లు ఉన్న సరే ప్రతి ఒక్కరికి 15 వేలు చొప్పున మే నెల నుంచి కొనసాగిస్తారని అన్నారు. పార్టీ కోసం కష్ట పడిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరసా వెంకట రత్నయ్య, సుదాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏ, రమేష్, మదు సూదన్ రెడ్డి, కొక్కు శంకరయ్య, కిషోర్, నారాయణ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పరిశ్రమల శాఖ అధికారిగా కేపీ సుధాకర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా పరిశ్రమల శాఖ అధికారిగా కె పి.సుధాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోజిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.

## దోమల నియంత్రణకు.. కాలువల్లో మలేరియా ఆయిల్ స్ప్రే

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పురపాలక సంఘం నందు సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యల్లో భాగంగా దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జనావాసాల మధ్య దోమల నియంత్రణకు సాయంత్ర సమయంలో ఫాగింగ్, మార్నింగ్ సమయంలో స్ప్రేయింగ్, జరుగుతోంది. కాలువలు, నీటి నిల్వ ప్రాంతాల్లో మలేరియా ఆయిల్ స్ప్రేయింగ్ చేయడం జరిగినది. సూళ్లూరుపేట పురపాలక సంఘం కమిషనర్ కె.చిన్నయ్య ఆదేశాలతో వార్డు శానిటేషన్ కార్యదర్శులు మరియు శానిటరీ మెస్త్రీలు విస్తృతంగా దోమల నియంత్రణ చర్యలు చేపడుతున్నారు. గురువారం పురపాలక సంఘం పరిధిలో నాగరాజపురం మరియు ఇంద్ర నగర్ ప్రాంతంలో కాలువలపై దోమల నియంత్రణకు మలతిన్ మందును స్ప్రేయింగ్ చేశారు. ఈ మందు నిల్వ నీటిలోని లార్వాలను నాశనం చేస్తుంది. తద్వారా దోమల వృద్ధి తగ్గుతుంది. పట్టణంలో అన్ని వార్డుల పరిధిలో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా కాలువలో దోమల వృద్ధి నియ త్రణకు మలతీన్ స్ప్రేయింగ్‌కు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ కె. రమేష్, వార్డు శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.



## రెవెన్యూ - ఫారెస్ట్ భూ సమస్యను పరిష్కరించాలి

- రెవిన్యూ ద్వారా పట్టా పొంది సాగు చేసుకుంటున్న రైతులను ఆదుకోవాలి
- సీఎం అభిమానించే అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి
- ఏపీ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్యే ఆదిమూలం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ తన సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలలో రైతులు, రెవెన్యూ శాఖ నుండి పట్టా పొంది, అభివృద్ధి చేసుకొని సాగు చేసుకుంటు న్నారన్నారు. ఇలాంటి భూములను రిజర్వు ఫారెస్ట్ అధికారులు తమవంటూ ఉన్నపలంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. ఈ భూములకు సదరు రైతులు విద్యుత్ శాఖ నుండి విద్యుత్ స్తంభాలు, మీటర్లను సైతం ఏర్పాటు చేసుకొని సాగు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే సభలో వివరించారు. ప్రధానంగా కేవీబి పురం మండలంలో కళత్తూరు, వేములపాడు, వగత్తూరు గ్రామాలతో పాటు నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో ఇలాంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇందులో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని ఎమ్మెల్యే సభ దృష్టికి తెచ్చారు. ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలను ప్రభుత్వం వారోత్సవంలా, అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కోరారు.



## యూనిఫాంతోనే విధులు నిర్వహించాలి

### - డీఎంహెచ్వో సుధారాణి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** యూనిఫామ్ ధరించి విధులు నిర్వహించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సుధారాణి ఆశా కార్యకర్తలను ఆదేశించారు. గురువారం నగరం లోని స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంహెచ్ఓ డాక్టర్ డిటి సుధారాణి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఆశా సిబ్బందికి డ్యూటీ సమయంలో యూనిఫామ్ వేసుకుని విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ అనిల్, జయరాముడు, మూర్తి పాల్గొన్నారు.

## అందరికీ పోషణ బి పడాయిపై శిక్షణ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** అంగనవాడి కార్యకర్తలకు అందరికీ పోషణ బి పడాయి పై శిక్షణ కార్యక్రమాన్ని సిడిపిఓ పద్మ సునందన ఆధ్వర్యంలో గురువారం జరిగింది. అంగన్వాడి కార్యకర్తలు వెదురుకుప్పం మండల పరిషత్ సమావేశ గదిలో శిక్షణకుహాజరయ్యారు. కార్యక్రమంలో 19 75లో ఐసిడిఎస్ ప్రారంభం చేసినప్పుడు నుండి ఇప్పటివరకు ఏ విధమైన మార్పులు చోటు చేసుకున్న విషయాలపై సిడిపిఓ చర్చించారు. ప్రీ స్కూల్ విద్యా విధానంలో జరిగిన అభివృద్ధి, ప్రీ స్కూల్ పిల్లలకు మరింత నాణ్యమైన బోధన చేయుటకు అవసరమైన శిక్షణ గురించి ఎంఈఓ మహేశ్వరరావు వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు శకుంతల, భారతి లు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణను ఇచ్చారు. శిక్షణ కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.



# నాటు సారా తయారీ, అమ్మకం, రవాణా చట్టరీత్యా నేరం



- నాటుసారా వినియోగం వల్ల కలిగే అనార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ప్రత్యామ్నాయ జీవనోపాధులు కల్పించడం ద్వారా నాటుసారా తయారీని నిర్మూలించాలి
- ప్రభుత్వ సంకల్పం నెరవేర్చడంలో ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయండి
- నాటుసారా తయారీ వినియోగంపై సమాచారం అందించిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14400 కు సమాచారమివ్వండి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.0 ద్వారా నాటుసారాను పూర్తిగా నిర్మూలించడానికి ప్రణాళికలను సిద్ధం చేసిందని, ప్రభుత్వ సంకల్పం నెరవేర్చడంలో ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో నాటు సారా రహిత సమాజం దిశగా ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నవోదయం 2.0 కార్యక్రమం అమలు పై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి మణికంఠ చందోలుతో కలసి ఎక్సైజ్, పోలీస్, ఫారెస్ట్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఎఫ్ఓ భరణి, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, తహశీల్దార్ లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాటు సారా తయారీ, అమ్మకం, రవాణా చట్టరీత్యా నేరమని, పిడి కింద శిక్షకు గురికావడం జరుగుతుందని హెచ్చరించారు. నాటుసారా వినియోగం వల్ల కలిగే అనార్థాల పై ప్రజలకు అవగాహన కల్పించి, తయారీదారులు, వినియోగదారులలో మార్పు తీసుకురావలన్నారు. జిల్లాలో చిత్తూరు అర్బన్, రూరల్, కార్వేటినగరం, నగరి, పుంగనూరు, కుప్పం, పులిచెర్ల మండలాలలో 52 గ్రామాలలో నాటుసారా తయారీ, వినియోగం ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. నాటుసారా నిర్మూలనలో భాగంగా ఎ - కేటగిరీ కింద నాటు సారా తయారు చేసి ఇతర ప్రాంతాలలో అమ్మే 8 గ్రామాలను, బి - కేటగిరీ కింద సారా తయారు చేసి అదే ప్రదేశాలలో వినియోగించే 17 గ్రామాలను, సి - కేటగిరీ కింద ఇతర గ్రామాల నుండి అక్రమ రవాణా చేసి అమ్మకం జరిపే 27 గ్రామాలుగా విభజించడం జరిగిందన్నారు. కేటగిరీ వారీగా ఉన్న గ్రామాలకు ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ అధికారులను నియమించి కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలన్నారు. నవోదయం 2.0 కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం దశల వారీగా నాటుసారా తయారీ, అమ్మకం, వినియోగంను పూర్తి నిర్మూలించడమే అని, ఇందులో భాగంగా నాటుసారా తయారీకి ప్రధాన ముడి సరుకుగా వాడే నల్లబెల్లం అమ్మకాలను నియంత్రించాలన్నారు. నాటు సారా తయారీదారులను గుర్తించి కళాజాతలు, గ్రామ సభలు, గోడపత్రికలు, కరపత్రాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీఓ ల ద్వారా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. నాటుసారా తయారీ, అమ్మకాలు జరిగే ప్రదేశాలలో సంబంధిత శాఖలు తనిఖీలు చేసి అవసరమైతే చట్ట రీత్యా క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. వి ఆర్ ఓ, వి ఆర్ ఏ లు గ్రామాలలో నాటుసారా అక్రమ తయారీ, నిల్వ, అమ్మకం జరుగుతున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. సారా తయారు చేసే ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం, చట్టరీత్యా చర్యలు తీసుకోవడంలో పోలీస్ అధికారులు అదనపు బలగాలను సమకూర్చాలన్నారు. నిర్మానుష్యమైన అటవీ ప్రాంతాలలో కూడా సారా తయారీ చేసే అవకాశం ఉన్నందున అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. నాటుసారా తయారు చేసే వారికి ప్రత్యామ్నాయంగా జీవనోపాధులు కల్పించడానికి నైపుణ్యాభివృద్ధి పెంపుకు చర్యలు చేపట్టి, స్వయం ఉపాధి కింద అవసరమైన ఆర్థిక సహాయంను బ్యాంక్ లతో సమన్వయం చేసుకుని ఋణాలు అందించాలని డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. దీనితో పాటు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి స్వయం ఉపాధి దిశగా వారి ఆలోచనలను మార్చాలని తెలిపారు. నాటుసారా తయారీ, రవాణా, వినియోగం పై సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు ఫోన్ చేసి తెలపాలని ప్రజలను కోరారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ నాటుసారా తయారీ, అమ్మకం, రవాణా పై సంబంధిత శాఖలతో కలసి పోలీస్ యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు. చట్ట రీత్యా నేరమైన నాటుసారా తయారీ, అమ్మకాలు, తదితరాల కారణాల వలన పట్టుబడితే జరిమానాలు విధించడం జరుగుతుందని, తరచూ ఇటువంటి చర్యలకు పాల్పడితే పిడి యాక్ట్ కింద కేసులు బుక్ చేస్తామన్నారు.

## షెడ్యూల్ కులాలకు సమన్యాయం చేసిన సీఎంకు కృతజ్ఞతలు

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** షెడ్యూల్ కులాలకు సమన్యాయం చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రొంపిచెర్ల మండల ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం రొంపిచెర్ల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట కూటమి ప్రభుత్వానికి పుష్పాంజులు లతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా, కుల సంఘాల



నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వివిధ కుల సంఘాల తరపున షెడ్యూల్ కులాలను విభజించి వర్గీకరణ సామాజికంగా సమన్యాయం చేసి అన్ని కులాలకు సరైన న్యాయం చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులకు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు మొగల్ మహమ్మద్ అలీ బేగ్, దళిత నాయకులు బండపల్లి సుభాష్, చర్మకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సద్దల హరిప్రసాద్, ఆటో యూనియన్ నాయకులు రఫీ, ఎస్సీ, ఎస్టీ కౌన్సిల్ నియోజకవర్గ ఇన్చార్జి బండపల్లి రమేష్, మండల అధ్యక్షులు రామాంజనేయులు, బీసీ నాయకులు చంద్రయ్య, దళిత నాయకులు వెంకట సిద్దులు, ఆవుల చంద్రయ్య, టీడీపీ నాయకులు రాజా, మైనార్టీ టీడీపీ సెల్ నాయకులు నౌషాద్, బావా చర్మకారులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే విగ్రహాల వద్ద ప్రహరీ గోడ మరమ్మతలు చేపట్టండి

**నాయుడుపేట, మేజర్న్యూస్** పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాల వద్ద ప్రధాన మురికి కాలువ గోడలు కూలిపోవడంతో,వాటిని మరమ్మ తులు చేపట్టాలని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం, సులూరుపేట నియోజకవర్గ అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ప్రహరీ గోడ మరమ్మతులు చేపట్టేందుకు మున్సిపల్ కమిషనర్ ఫజ్జులుల్లా కు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జువ్వలపాటి మస్తాన్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా బీసీ సంఘం తరపున మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని,అయితే విగ్రహాల ఎదుట ఉన్న ప్రధాన మురికికాలువ గోడలు పూర్తిగా పడిపోయి ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్నికి అంతరాయం రాకపోకలకు కలిగిస్తున్నాయన్నారు. అంతేకాకుండా ఈ సమస్యను పలుమార్లు మున్సిపల్ అధికారులకు తెలియజేశామనీ కానీ ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. వెంటనే మునిసిపల్ కమిషనర్ స్పందించి పరిశీలించి ప్రహరీ గోడలు నిర్మాణానికి పరమతులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎస్ రామయ్య, మండల అధ్యక్షులు వినుకొండ శివ, టౌన్ అధ్యక్షులు ఆవుల వినోద్, నియోజకవర్గ కమిటీ సభ్యులు ముద్దా పార్టీ బాలాజీ,ఎస్ కే షరీఫ్, తదితరులు ఉన్నారు.

## పునరావాసం కల్పించి ఆదుకోవాలి



**శాంతిపురం మేజర్న్యూస్:** మండల పరిధిలోని మఠం గ్రామపంచాయతీ, సంతూరు గ్రామంలోని ప్రజలు తమకు పునరావాసము కల్పించాలని కోరుతూ బహుజన సేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు చందు విచ్చేశారు. తహశీల్దారు కార్యాలయం ఎదుట బాధిత కుటుంబ సభ్యులు,బహుజనసేన,సమతా సైనిక్ దళ్ సభ్యులు ఆవాసం కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి ఇండ్లను కూల్చివేయడం బాధాకరమని,వారికి వెంటనే పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని,అధికారుల సైతం స్పందించి సమయం మించకుండా బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన రెవెన్యూ అధికారులు బాధితుల వివరాలు సేకరించామని,వాటిపై పూర్తి విచారణ జరిపి,విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,వారి సహకారంతో అర్హులందరికీ పునరావాసం కల్పించడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప, చిత్తూరు జిల్లా అధ్యక్షులు సతీష్, ఉపాధ్యక్షులు కుమార్, కె.వి శ్రీనాథ్, కె.తిప్పస్వామి, శ్రీనివాసులు, గురుమూర్తి, గణేష్, గిన్నెల మనోహర్ రెడ్డి, లారా, భాను ప్రకాష్, రాఘువేంద్ర యాదవ్, నవీన్, వెంకట్ యాదవ్,సొట్ట రెడ్డి, కార్తీక్, మావిళ్ళ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## హెూరాహెూరీగా జరిగిన వేలంపాట

**ఎస్ఆర్ పురం మేజర్న్యూస్:** మండలంలోని కొత్తపల్లి మిట్ట మేజర్ పంచాయతీ కొత్తపల్లి మిట్ట వారపు సంత వేలం పాట కొత్తపల్లి సచివాలయంలో పోలీసులు టిడిపి వైకాపా పార్టీల మధ్య పోలీస్ బందోబస్తుతో హెూరాహెూరీగా జరిగింది గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ పాటను వైకాపాకు చెందిన స్కైలా జయ చంద్రారెడ్డి 9,15,000కి పాట పాడి సంత ను దక్కించుకున్నారు. గత ఏడాది ఈ సంత ను 5, 30,000కు పడగా అంతకు ముందు సంవత్సరం ఒక లక్ష 16 వేలు మాత్రమే సంత వేలంపాట పాడేవారు. గురువారం జరిగిన వేలంపాటలో టిడిపి వైకాపాకు మధ్య గొడవలు జరుగుతాయన్న ఉద్దేశంతో పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు 30 మంది వేలం పాటలో పాల్గొనగా స్కైలా సంత దక్కించుకున్నారు. పంచాయతీ కార్యదర్శి బాలరాజు సంత నియమ నిబంధనలను పాటించారు. కాగా స్కైలా ఈరోజు సంత పాడిన అనంతరం దాదాపు 6 లక్షల రూపాయల వరకు వేలంపాటికి జమ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జిల్లా పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పోషణ్ బి పడాయి బి అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** పోషణ్ బి పడాయి భీ మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణలో గర్భవతులు నుంచి మూడేళ్ల పిల్లల వరకు అందించే పోషణలపై శిక్షణలో ఉంటాయని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సులోచన రమాదేవిలు తెలిపారు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని పథకంలో నిర్వహించే పలు కార్యక్రమాలపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. నవ చేతన ఆదర్శ శీల కార్యక్రమాలలో భాగంగా పుట్టినప్పటినుంచి మూడు సంవత్సరాల లోపు శిశువు యొక్క పెరుగుదల గురించి డిజిటల్ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో రమాదేవి సులోచనలు రిసోర్స్ పర్సనల్గా వ్యవహరించారు.



## పి ఫోర్ సర్వేలో అందరూ పాల్గొనండి



కార్వేటి నగరం మేజర్‌న్యూస్: కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగము, కార్వేటి నగరం తహసిల్దార్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ సహకారంతో గురువారము విద్యార్థులకు పి ఫోర్ సర్వే యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పి ఫోర్ సర్వేలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏ ఎస్ ఓ నాగార్జున మరియు వీఆర్వో బాలచంద్ర సింగ్ మాట్లాడుతూ పి ఫోర్ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ సర్వేలో ఎలా పాల్గొనాలని విషయాన్ని విస్తీకరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మధ్య ఆర్థిక అసమానతలను తొలగించి జీవన ప్రమాణాలు మెరుగుపరిచే ఉద్దేశంతో పబ్లిక్ ,ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్ షిప్ ప్రారంభించిన పిఫోర్ సర్వేలో అందరూ ప్రభుత్వం ఇచ్చిన లింకు ద్వారా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హరిబాబు, సుబ్బారావు, జోగి ప్రసాద్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చైల్డ్ హోమ్‌లో పుట్టిన రోజు సంబరాలు



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలోని లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ క్లబ్ సభ్యురాలు హేమలత పుట్టినరోజు సందర్భంగా బుధవారం మన్నారు పోలూరులోని రైస్ ఏ చైల్డ్ హోమ్ లోని చిన్నారుల నడుమ జరుపుకున్నారు, లయన్స్ క్లబ్ అద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో ముందుగా చిన్నారుల నడుమ హేమలత చేతులు మీదుగా పుట్టినరోజు కేకును కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అనంతరం హోమ్‌లో ఉన్న చిన్నారులకు క్లబ్ ట్రెజరర్ అప్పారావు సహకారంతో సోప్, టవల్ అందించారు. అలాగే సోప్ బాక్స్ కూడా అందించడం జరిగింది. అదే విధంగా అందరికి అల్పాహారం పంచిపెట్టారు, ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఆదిశేషారెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణ రావు, ట్రెజరర్ అప్పారావు క్లబ్ సభ్యులు హోమ్ నిర్వాహకులు నెల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడి మృతికి నివాళి



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో ఔట్ సోర్సింగ్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న వి. మోహన్ మృతికి నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా పి.లోకేష్ లు నివాళులు అర్పించారు. మిట్టూరు మాస్టర్‌లో విధులు నిర్వహించే మోహన్ అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. కమిషనర్, ఎంహెచ్వో, శానిటరీ ఇన్స్పెక్టర్లు సంతపేటలోని మృతుడి నివాసానికి వెళ్లి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం తరఫున మట్టి ఖర్చుల కింద రూ.15వేలు కుటుంబ సభ్యులకు అందించారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు. నగరపాలక అధికారులు, కార్మికులు మృతుడికి నివాళులర్పించారు.

## ఏకలవ్య కాలనీ పుస్తకానికి గీతాంజలి స్మారక పురస్కారం2025



**పలమనేరు, మేజర్‌న్యూస్:** తెలుగు సాహిత్యంలో తొలి ఎరుకల కథా సంపుటి ఏకలవ్య కాలనీలి పుస్తకానికి గానూ రచయిత, నవలాకారుడు, పలమనేరు బాలాజి లిశ్రీమతి గీతాంజలి స్మారక సాహితీ పురస్కారానికిలి ఎంపికయ్యారు. నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు లికరణం విమల ఈ మేరకు పురస్కార గ్రహీతకు వివరాలను తెలిపారు. గతంలో ఈ పురస్కారాన్ని ప్రముఖ రచయితలు డాక్టర్ మౌని, పత్తిపాటి రమేష్ నాయుడుకు అందజేసినట్లు ఆమె తెలిపారు. గత మూడున్నర దశాబ్దాలుగా కథ కవిత నవల విమర్శ పత్రికల్లో సాహిత్య కృషిని కొనసాగిస్తున్న పలమనేరు బాలాజి గీతాంజలి స్మారక సాహిత్య పురస్కారానికి ఎంపిక కావడం పట్ల రచయితలు సాహిత్యాభిమానులు హర్షాన్ని వ్యక్తం చేశారు.

## సుగుటూరు గంగమ్మకు ప్రత్యేక పూజలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బెస్తవీధిలో కొలువైన శ్రీ సుగుటూరు గంగమ్మ ఆలయంలో గురువారం వేద పండితులు హోమాధి కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారి శిల విగ్రహాన్ని ఫల పంచామృతాలతో పాటు వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ బి -పడాయి బిపై శిక్షణ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 67 మంది అంగన్వాడి కార్యకర్తలకు 3 రోజులు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు శిక్షణ నిర్వహిస్తారని ఐసిడిఎస్ సిడిపిఓ పద్మసునంద అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోషన్ బి – బడాయి బి శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ఈ శిక్షణలో నవచేతన్ ఆధార్ షీలా అనే కొత్త కార్య కళాపాలను గురించి అంగన్వాడీలకు వివరిస్తారు. కార్యక్రమంలో భాగంగా పిల్లల శారీరక మానసిక సామర్థ్యాలను పెంపొందించడం లో కార్యకర్తల ప్రాముఖ్యత గురించి సూపర్వైజర్స్ ఇందిరా, షామిని తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా సుందరీకరణ

**– ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో శరవేగంగా అభివృద్ధి పనులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రంజాన్ పండుగ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ప్రధానమైన ఈదులగుంట ఈద్గాలో ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ఈద్గా కమిటీ సలహాలు, సూచనలతో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది కలుగకుండా సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఆ మేరకు ఈద్గా ప్రాంతమంతా చదును చేసే పనులు ఊపందుకున్నాయి. పండుగ రోజు మైనారిటీ సోదరులు సామూహికంగా ప్రార్ధనలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ముస్లీం మైనారిటీలకు ఇచ్చిన హామీ మేరకు ఇటీవల అసెంబ్లీ వేదికగా శ్రీకాళహస్తిలో ఈద్గాలు, దర్గాలు, షాదీఖానాలు, బరైలగ్రౌండ్ల దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ముస్లీం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ఈదులగుంట ఈద్గా పరిశీలన సమయంలో అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఆ మేరకు నెలకొన్న సమస్యలు పరిష్కారం. సంక్షేమం కోసం అసెంబ్లీలో ప్రస్తావించారు. ఇప్పుడు రానున్న రంజాన్ పర్వదినం నాటికి మైనారిటీలు పవిత్ర ప్రార్ధనలకు ఎటువంటి అసౌకర్యం ఉండకూడదనే సంకల్పంతో ఎమ్మెల్యే కమిటీ సలహాలు, సూచనలతో సాంప్రదాయంగా ఈద్గా అభివృద్ధి పనులను చేపట్టారు. ఇప్పడీ పనులు శరవంగా సాగుతున్నాయి. తొలివిడతగా ముళ్ళపొదలు, పిచ్చిమొక్కలు పెరిగిపోయి గుంతలు మిట్టలుగా మారిన ఈద్గా పరిసరాలను పరిశుభ్రం చేయించే పనులకు శ్రీకారం చుట్టారు. రంజాన్ పర్వదినం నాటికి దశలవారీగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసుకుని అవసరమైన సదుపాయాలతో ఈద్గా సుందరకంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సాగుతున్న ఈ పనులను ఎప్పటికప్పుడు అసెంబ్లీ సమావేశాల నిమిత్తం రాజధాని అమరావతికి వెళ్లినా పరిస్థితులను తెలుసుకుంటూ పరుగులు తీయిస్తున్నారు. రెండుమూడు రోజుల్లో ఇక్కడ చేపట్టిన పనులు పరిశీలనకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రానున్నారు. ఇదిలా ఉంటే.. ఈదులగుంట ఈద్గా సుందరీకరణకు సాగుతున్న పనులతో ముస్లీం సోదరులు, సోదరీమణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. నాడు ఈదులగుంట ఈద్గాకు స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్థలం కేటాయిస్తే నేడు ఆయన తనయుడు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సకల సౌకర్యాల కల్పించడానికి సుందరీకరణకు శ్రీకారం చుట్టడం పట్ల తమ కృతజ్ఞతలను తెలియజేస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న పింఛన్ల తనిఖీ

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో సామాజిక భద్రత పింఛన్ల తనిఖీ కొనసా గుతోంది. ఇందులో భాగంగా ప్రతిభవంతుల పింఛ న్లను వైద్యులు పరిశీలిస్తు న్నారు. స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్,ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో పింఛన్ల తనిఖీ చేస్తున్నారు.ఇందులో భాగంగా గురువారం ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల అభివృద్ధి సలహా సొసైటీ సభ్యులు హేమభూషణ్ పర్యవేక్షణలో తిరుపతి రుయా ఆసుపత్రి వైద్యులు జగదీష్ పింఛన్ల తనిఖీ చేపట్టారు. రోజుకు 50 కేసులను పరిశీలించి ప్రతిభవంతుల అంగవైకల్యాసాతాన్ని నమోదు చేయడం జరుగుతుంది.అర్హత లేని వారికి కూడా పింఛన్ సొమ్ము అందుతున్నట్టు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం దీనిపై తనిఖీ చేపట్టింది. ఇప్పటికే మండలంలో పెరాలసిస్, డయాలసిస్కు సంబంధించి లబ్ధిదారులకు అందుతున్న పింఛన్ తనిఖీ పూర్తయ్యాయి. ఇప్పటివరకు మండలంలో 712 మంచి లబ్ధిదారులు అంగవికలాంగుల పింఛన్ల సొమ్మును అందుకుంటున్నట్టు ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఇందులో ఇప్పటివరకు సంబంధించి 505 మంది లబ్ధిదారుల తనిఖీ పూర్తి చేయడం జరిగిందని చెప్పారు.





## పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎల్. భాస్కర్ ఏకగ్రీవ ఎన్నిక

పలమనేరు, మేజర్‌న్యూస్: పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎల్. భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. న్యాయవాద వృత్తిలో 26 సంవత్సరాలుగా రాణిస్తున్న....ఎల్. భాస్కర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక కావడం పట్ల ఆప్తులు శ్రేయోభిలాషులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు.ఏజీపీగా నాలుగు సంవత్సరాలు సేవలందించి, నోటరీగా సేవలందిస్తున్న భాస్కర్. టిడిపి లీగల్ సెల్ చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధిగా వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా అటు న్యాయవాద వృత్తిలోనూ ...ఇటు సేవా రంగంలో విశేష సేవలు చేసిన, చేస్తున్న...ఎల్.భాస్కర్ గురువారం జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికల అధికారిగా నారాయణ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కే.లక్ష్మీపతి ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎల్. భాస్కర్ ఎన్నిక కావడం పట్ల తోటి న్యాయవాదులు శ్రేయోభిలాషులు అభినందనలతో ముంచెత్తారు. పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎల్. భాస్కర్, వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ షరీఫ్, వి.చంద్రశేఖర్, షరీఫ్.జనరల్ సెక్రెటరీగా బర్కత్ బి, జాయింట్ సెక్రటరీగా జి.ఆర్. రవి ట్రెజరర్‌గా ఫామిద్ భాష, లైబ్రేరియన్‌గా ఇబ్రహీం, లేడీ రిప్రజెంటేటివ్‌గా మహేశ్వరి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా రంజిత్‌షాను ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఎల్. భాస్కర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్స్ సంరక్షణ అసోసియేషన్ లక్ష్యం



**తిరుపతి, ప్రతినిధి మేజర్‌న్యూస్ :** టూ వీలర్స్ మెకానిక్స్, వారి కుటుంబాల సంరక్షణ లక్ష్యంగా అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని శ్రీబాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ స్పష్టం చేశారు. అసోసియేషన్ నెలవారి సమావేశం యూత్ హాస్టల్ ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో బోస్ కంపెనీ ప్రతినిధులు విచ్చేసి మెకానిక్ బైక్ సర్వీస్ పాయింట్ పై అవగాహన కల్పించి లేబర్ లైసెన్సులు అసోసియేషన్ ఆధ్వర్యంలో మెకానిక్స్ కు అందజేశారు. ఈ సందర్భంగా మెకానిక్స్‌కు కొంత అమౌంట్ ను, ప్రతి మెకానిక్ కు బహుమతులను అందజేశారు. ఇటీవల మెకానిక్ షాపులో చోరీ జరగడంతో 24వేల రూపాయలు నష్టపోయారు. దీంతో ఆ నష్టాన్ని ప్రతి మెకానిక్ స్వతహాగా నష్టపోయిన మెకానిక్ కు తమవంతుగా అందజేసి అండగా నిలిచారు. కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రానున్న రోజుల్లో ప్రతి మెకానిక్‌ని దృష్టిలో ఉంచుకొని అసోసియేషన్ తరపున డ్రైవింగ్ లైసెన్స్ తీసేస్తామని హామీ ఇచ్చారు. ఏప్రిల్ నెలలో బీవీస్సీ, ఎలక్ట్రికల్ వాహనాలపై ప్రతి మెకానిక్ కు ఇస్తామని తెలియజేశారు. మెకానికులు అవసరాలను దృష్టిలో ఉంచుకుని శ్రీబాలాజీ శ్రీబాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ నిరంతరం వారికి అండగా నిలుస్తూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం బోస్ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సెక్రటరీ విఎస్ హరిప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ చందు, ట్రెజరర్ ఎస్ షఫీ, జాయింట్ సెక్రెటరీ వి ఆనంద్, సలహాదారుడు ఏ ఎమ్ గోపి, కమిటీ సభ్యులు మధు కుమార్ ప్రసాద్ జాకీర్ గోపి విశ్వనాథ్ తో పాటు వ్యవస్థాపకులు ఎన్ఆర్ భాష, కృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## తిరుపతిలో గణనీయమైన వృద్ధి దిశగా స్విగ్గీ బోల్ట్ సేవలు ...

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** ప్రముఖ మార్గదర్శిక అన్ డిమాండ్ సౌలభ్య వేదిక స్విగ్గీ యొక్క వినియోగదారుల ప్రత్యేకమైన బోల్ట్ సేవలు తిరుపతిలో గణనీయమైన వృద్ధిని సాధించినట్లు స్విగ్గీలోని ఫుడ్ మార్కెట్ ప్లేస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిధార్థ్ భకూ తెలిపారు. స్విగ్గీ యొక్క శీఘ్ర ఆహార డెలివరీ సేవ బోల్ట్ తిరుపతి నగరంలో పెద్ద ఎత్తున వృద్ధిని నమోదు చేసిందన్నారు. నగరంలోని ప్రజలు ఆహార పంపిణీకి సంబంధించి నెల నెలకు ఆర్డర్ వృద్ధిని 24 శాతం బోల్ట్ సాధించిందన్నారు. బోల్ట్ బై స్విగ్గీ 10 నిమిషాల్లో పంపిణీ చేసిన తాజా ఆహారాన్ని వాగ్దానం చేస్తుందని, ఇప్పటికే 40 శాతం తిరుపతి రెస్టారెంట్లు ఇప్పటికే బోర్డులో భాగస్వామ్యం అయ్యాయన్నారు. అల్పాహారం, భోజనం, స్నాక్స్, విందు అర్ధరాత్రి కూడా అగ్ర వేగంతో పంపిణీ చేయబడిన అనేక వస్తువుల నుండి ఆహార పదార్థాలు ఎంచుకోవచ్చునని చెప్పారు. ముఖ్యంగా భోజన ఆర్డర్లు మొత్తం బోల్ట్ ఆర్డర్‌లలో 38 శాతం, తరువాత విందు 35 శాతం వద్ద ఉంటుందన్నారు. స్విగ్గీ యొక్క బోల్ట్ కేవలం వేగం గురించి మాత్రమే కాకుండా, రెస్టారెంట్లు ఆప్టిమైజ్ చేసిన వర్క్‌ఫ్లోలు, తగ్గిన వేచి ఉన్న సమయాలు పునరావృత ఆర్డర్‌లలో పెరుగుదలను చూస్తున్నాయని చెప్పారు.

## వైష్ణవి కోనేరు వద్ద అసాంఘిక కార్యక్రమాలు చట్టారీత్యా నేరం



శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:
తిరుపతి జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు శ్రీకాళహస్తి పట్టణం జయరాం రావు స్ట్రీట్ లో ఉన్నటువంటి వైష్ణవి కోనేరు పరిసర ప్రాంతాలలో మద్యం తాగడం. వంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని శ్రీకాళహస్తి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అక్కడ విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం జరిగింది. ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు కూడా పెట్టడం జరిగిందని తెలిపారు. ట్ మణికంఠ,వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలత తదితరులు ఉన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** తృటిలో తప్పిన ప్రమాదం ప్రయాణికులు క్షేమం, చిత్తూరు నుంచి పుత్తూరుకి వెళ్తున్న ఆర్టీసీ బస్సు కార్వేటినగరం ధర్మరాజు ఆలయం సమీపంలో ఉన్న బ్రిడ్జి వద్ద ఆర్టీసీ బస్సుకు టైర్ పగిలిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. డ్రైవర్ చాకచక్యంతో బస్సును ప్రక్కన కేబుల్ కులోడిన కాలవలో దిగిపోయింది. దీంతో ప్రయాణికులు క్షేమంగా ఎటువంటి గాయాలు లేకుండా పెద్ద ప్రమాదం నుంచి తప్పింది. అనంతరం పుత్తూరు నుంచి ఆర్టీసీ అధికారులు టైరు పంపడంతో బస్సు డిపోకి వెళ్ళింది.

## మహా కుంభాభిషేక మహోత్సవంలో ఎమ్మెల్యే తల్లిదండ్రులు



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక కట్టమంచి నందు గల శ్రీ సమర్థ సద్గురు సాయినాథ త్రయాహ్నిక పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవంలో చిత్తూరు ఎమ్మెల్యే తండ్రి గురజాల చెన్నకేశవుల నాయుడు, తల్లి రజినీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి మాజీ ఎమ్మెల్యే సీ.కే బాబు, సతీమణి సీ.కే లావణ్య బాబు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

## సంరక్షణ పద్ధతులపై అవగాహన



**పలమనేరు, మేజర్ న్యూస్:** రూరల్ మండలంలోని కూర్మాయి గ్రామంలో షెడ్యూల్ కులాల రైతులకు శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అధ్యాపక సిబ్బంది సస్యరక్షణ మందుల వినియోగం సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. ప్రదీప్, మాట్లాడుతూ పురుగుల మందులను వినియోగించే విధానంలోని మెలకువలను క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా మందుల పిచికారి చేసినప్పుడు. మాస్క్ సంరక్షణ దుస్తులు చేతి తొడుగులు కంటి అద్దాలను తప్పనిసరిగా వినియోగించాలని తెలిపారు. అనంతరం డాక్టర్ పి కార్తీక్ రెడ్డి, ఉద్యాన విభాగం అధిపతి వ్యవసాయ కళాశాల వారు మాట్లాడుతూ పురుగు మందుల అవశేషాల వల్ల ఆరోగ్యం చినిస్తోందని పురుగు మందులను ఏ విధంగా వాడాలి స్ప్రైడర్ వినియోగించే పద్ధతులను తెలిపారు. రైతులకు పురుగుమందుల వినియోగించేటప్పుడు వాడవలసిన మాస్కు కళ్ళజోళ్ళు చేతి తొడుగులు కిట్లను అందజేస్తారు. అనంతరం పలమనేరు వ్యవసాయ శాఖ అధికారి సంధ్య, మాట్లాడుతూ... వ్యవసాయ విభాగంలోని వివిధ కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పందన, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై మెరుపు దాడి



**గుడిపాల మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో ముందస్తు సమాచారం మేరకు ఎస్సై రామ్మోహన్ బృందంతో శ్రీరంగపల్లి అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు స్థావరాలపై మెరుపు దాడి నిర్వహించారు. సమాచారం రావడ స్థావరాలను గుర్తించి నలుగురు అరెస్టు చేసినట్లు రామ్మోహన్ తెలిపారు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు పేకాట స్థావరం వద్ద వారి వద్ద నుండి 12,100 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ముద్దాయి వివరాలు. శరవణ వెపాలమని చేను, అబ్బన్న, పృధ్వి సురేష్ బాబు, కొత్తపల్లి గ్రామానికి చెందిన వాసులు.పోలీసుల రాకను గుర్తించి ఏడు మంది తప్పించుకొని అటవీ ప్రాంతం గుండా పరుగులు తీశారు. తొందరగా వారిని కూడా పట్టుకొని వారిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇలాంటి స్థావరాలు మరెక్కడైనా ఉంటే తమకు గోప్యంగా సమాచారమే ఇస్తే పేకాట అరికట్టవచ్చని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

## మార్కెట్లు, దుకాణాలు వేలం వాయిదా

**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 21 వ తేదీ నిర్వహించాల్సిన వేలం పాటను 22 వ తేదీ కి వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ఎన్.మౌర్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలో 1.ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్టు 2. రామచంద్ర గుంటకట్ట మార్కెట్టు 3. జంతువధశాల 4.గాంధీరోడ్డు, తిలక్ రోడ్డు, మాస్క్ రోడ్డు వగైరా స్థలములు 5. భారతి బస్టాండ్ పార్కింగ్ స్థలములకు 6. జి. ఎన్ , జి. ఎస్ మాడా స్ట్రీట్ నందు పార్కింగ్ స్థలము 7. వినాయక సాగర్ పార్కు 8. షాపింగ్ కాంప్లెక్స్ వెనుక నిర్మించిన గ్రౌండ్, మొదటి అంతస్తులో "గేమ్ జోన్" పెట్టుకొనుటకు 9. వినాయక సాగర్ నందు షాపింగ్ కాంప్లెక్స్ రెండవ అంతస్తు హాలును 10. తిరుపతి నగరపాలక సంస్థకు చెందిన స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్, తిరుపతి వారు నూతనముగా నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ఇందిరా మైదానము) గ్రౌండ్, మొదటి అంతస్తు, రెండవ అంతస్తులకు ఈనెల 21 వ తేదీ ఉదయం 11.00 గంటలకు సీల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించ నిర్ణయించారు. 21 వ తేదీ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తిరుపతి పర్యటన సందర్భంగా 21 వ తేదీ నిర్వహించవలసిన సీల్డ్ టెండర్, బహిరంగవేలం 22 వ తేదీ ఉదయం 11 గంటలకు వాయిదా వేస్తున్నామని కమిషనర్ తెలిపారు.

## బాలుర గురుకులంలో ఐదవ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశం నిమిత్తం ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు స్థానిక జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల ప్రధాన ఆచార్యులు సత్యనారాయణ పేర్కొన్నారు.2025- 26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి ప్రవేశానికి నాలుగో తరగతి చదువుకుంటున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఐదవ తరగతి సంబంధించి పాఠశాలలో 80 సీట్లు ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.అలాగే 6,7,8,9 తరగతులలో మిగిలిపోయిన సీట్లకు సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు.ఇందుకు బిసి,ఎస్సీ,ఎస్టి,ఓసి విద్యార్థులు అర్హులు అన్నారు.ఐదవ తరగతి ప్రవేశానికి సంబంధించి 2025 ఏప్రిల్ 27, మిగిలిపోయిన సీట్లకు ఏప్రిల్ 28న ప్రవేశ పరీక్షలు ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్షల ఆధారంగా సీట్లు భర్తీ అవుతుందన్నారు.దీనికి సంబంధించిన వెబ్సైట్లో 2025 మార్చి 20 లోపు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 91 99121 82725, 9440401871 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## పశుపోషణాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కృషి

**- తెలుగుదేశం నేత రెడ్డి వారి గురువారెడ్డి**



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాయల్ సెంటర్‌లో పసుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేదూడల ప్రదర్శన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వెటర్నరీ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఒక మంచి కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే వెటర్నరీ అధికారులను మీ వద్దకే పంపి పాడి పరిశ్రమను సమృద్ధిగా అభివృద్ధి చేసి దిగు స్థాయిలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలు వారికి ఆదాయ వనరుగా మార్చాలని ఆలోచనతో ముందుకు పోతున్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా 2014 19 మధ్యలో కూడా ఎక్కువ మందికి సబ్సిడీ రుణాలు ఇచ్చి ప్రోత్సహించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వాన్ని చంద్రబాబు నాయుడుది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పున్నారావు, జిల్లా పశు శాఖ అధికారి డాక్టర్ రవికుమార్, డిఎల్‌డివో డాక్టర్ బాలసుబ్రమణ్యం, ఏడి డాక్టర్ జ్యోతి, పాపనాయుడుపేట వెటర్నరీ డాక్టర్ హేమచంద్ర, రెడ్డి. ఏర్పేడు డాక్టర్ శిల్పా రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల్యం నుంచే సేవాగుణం అలవరచుకోండి



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** బాల్యం నుంచే సేవాగుణం అలవరచుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు సూచించారు. వేసవి నేపథ్యంలో తొట్టంబేడు మండల పరిధిలోని బసవయ్యనపాళెం ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం, భవిత కేంద్రంలో 65మంది, రామచంద్రాపురం పాఠశాలలో 85మంది, అంగన్ వాడీ కేంద్రంలో 20మంది పిల్లలకు గురువారం ఆయన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... ఈ వేసవిలో ఎండతీవ్రత చాలా ఎక్కువగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వైద్యుల సలహా మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని నిర్ణయించానని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా ఇప్పటికే శ్రీకాళహస్తి మండలంలో ఈ కార్యక్రమం పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ ఆనంద్ రెడ్డి శుభాకాంక్షలు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట రిజిస్ట్రార్‌గా ఆనంద్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో ఆయనను శుభాకాంక్షలు తెలిపిన శ్రీ కాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. గురువారం రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆయన పుష్పగుచ్చం అందించి దుశాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్, గుణశేఖర్, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి మునిసిపల్ పాఠశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:**



ప్రపంచ మౌఖిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, రోడ్, తిరుపతి మునిసిపల్ పాఠశాలలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బాలకృష్ణ నాయక్ మౌఖిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో గల ప్రాముఖ్యతను వివరిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిషన్ డా. ప్రదీప్, నెహ్రూ నగర్ వైద్య అధికారి డా. నజ్మా ఆజం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మేనేజర్ డా. ఆర్. గుణశేఖర్, దంత వైద్యులు డా. ప్రత్యూష, డెంటల్ టెక్నీషియన్ బి. మహేష్, ఇతర సిబ్బంది, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ, స్వచ్ఛమైన దంతాలను కాపాడుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించబడిందన్నారు.

## మహిళలు అవని డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కొత్తగా తీసుకొచ్చిన అవని డిపాజిట్ పథకం మహిళలకు ఒక వరమని చంద్రగిరి డిసిసి బ్యాంక్ మేనేజర్ సంకీర్తనశ్రీ అన్నారు. గురువారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ అవని డిపాజిట్ పథ కం కేవలం మహిళలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పథకంలో డిపాజిట్ చేసుకున్న వారికి డిసిసిబి అత్యధికంగా 8.30 శాతం బ్యాంకు వడ్డీ చెల్లిస్తుందన్నారు. అదే సీనియర్ సిటిజన్ మహిళలకు అయితే 8.40 శాతం వడ్డీ వస్తుంది అన్నారు. అవని డిపాజిట్ పథకం కాలపరిమితి 333 రోజులుగా బ్యాంకు యాజమాన్యం నిర్ణయించిందని పథకంలో కనిష్ట డిపాజిట్ 10,000 నుంచి స్వీకరిస్తామని ఆమె తెలిపారు. తమ బ్యాంకులో అవని డిపాజిట్ పథకంలో డిపాజిట్ సొమ్ముకు డిసిసిబి ఇన్సూరెన్స్ రక్షణ కూడా కల్పిస్తుందన్నారు. డిపాజిట్ స్వీకరణ మార్చి 7వ తేదీ నుంచి ప్రారంభమైందని పథకానికి 2025 మార్చి 31 తుది గడువు అని ఆమె వివరించారు. ఈ పథకంలో డిపాజిట్ చేసి అత్యధిక వడ్డీని కోరారు. అవని డిపాజిట్ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

డాక్టరేట్ బిరుదు గ్రహీత రాజశేఖర్ దీక్షితులలో సన్మానించిన వాసవి వనిత క్లబ్ 20సీటీఆర్31

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:**
స్థానిక అభీష్టత మృత్యుంజయశ్వర స్వామి ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితులను వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఇటీవల కలకత్తాలో ఆయన డాక్టర్ బిరుదు అందు కున్నందుకు గౌరవార్థకంగా ఘనంగా సన్మానించినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఇస్సా నాగలక్ష్మి తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంకా వాసవి వనితా క్లబ్ గౌరవాధ్యక్షులు రామ్ కుమార్ వాసవి క్లబ్ అధ్యక్షుడు అన్నం రంగవల్లి అమరావతి శ్రీనాథ్ సెక్రటరీ లోకేష్ కోశాధికారులు కలపాటి వాణి అమరావతి అమర్నాథ్ వనిత వాసవి క్లబ్ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు సస్పెండ్

**తిరుపతి జిల్లా డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్**

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో భాగంగా మేట్‌లతో పాటు వివిధ శాఖలో సిబ్బంది పనిచేయడంలో నిర్లక్ష్యం అవకతవకులు జరిగినట్లు గుర్తించామని తిరుపతి జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం వాకాడు మండల పరిషత్ కార్యాలయం మహాత్మా గాంధీ ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయం ఆవరణంలోని జిల్లా ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో సామాజిక తనికి బహిరంగ వేదిక కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ మండలంలోని గత ఆర్థిక సంవత్సరంలో 8 కోట్ల 28 లక్షల రూపాయలతో ఉపాధి హామీ పనులు జరిగాయని తెలిపారు. మండలంలోని పలు పంచాయతీలలో మేట్లను, సిబ్బందిపై పిడి శ్రీనివాస్ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు, ఏపీఓ పనితీరు నిర్లక్ష్యంపై మండిపడ్డాడు, పనులలో కొన్ని పంచాయతీలలో అనుకున్న పనులు జరగలేదని, ఆవేదన వ్యక్తం చేశారు, కల్లూరు, వాకాడు, ముట్టెంబాక గ్రామాలలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను మార్చాలని ఆయా గ్రామ పంచాయతీ ప్రజలు పీడీకి ఫిర్యాదు చెశారు. మండలంలో కల్లూరు, ముట్టెంబాక పంచాయతీల్లో తప్ప మిగిలిన పంచాయతీల్లో పనులు బాగా జరిగాయన్నారు. అవకతవకలకు పాల్పడిన ముట్టెంబాక, కల్లూరు ఫీల్డ్ అసిస్టెంట్‌లను సస్పెండ్ చేస్తు వీరిపై ఎంక్వయిరీ చేసి నివేదిక తనకు పంపించాలని సంబంధించిన అధికారులకు ఆయన సూచించారు. మండలంలోని రావిగుంటపాలెం ఫీల్డ్ అసిస్టెంట్‌ను పీడీ శ్రీనివాస్ ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిజెపి గూడూరు నియోజకవర్గం కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి లు గ్రామ ప్రజలతో కలిసి వాకాడు ఫీల్డ్ అసిస్టెంట్ను మార్చివేయాలని పీడీ కి విన్నవించారు.



ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీడి చిరంజీవి, ఎన్‌ఆర్‌ఈ జీఎస్ సిబ్బంది, సర్పంచ్‌లు దువ్వూరు విజయ భాస్కర్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీడీవో గోపీనాథ్, కోట ఏపీవో పూర్ణిమ, వివిధ శాఖల సిబ్బంది ఉన్నారు.

# చిత్తూరు కార్పొరేషన్‌లో అవకతవకలు

(మొదటిపేజీ తరువాయి)




మాత్రం బిల్లులను చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. ఇంజనీరింగ్ విభాగంలోని కొంతమంది అవినీతి అధికారులు ఏ పార్టీ వారు అయితే నేమి ఏ ప్రభుత్వం అయితే మాకు ఏమి మాకు కరెన్సీ ఇస్తే ఫైల్ కదులుతాయి అన్న ధీమాతో వ్యవహరిస్తున్నారు. దీంతో నాణ్యతతో సకాలంలో పనులు పూర్తిచేసిన సకాలంలో బిల్లులు ఇవ్వక ఆలస్యం జరుగుతుండడంతో అదే ఇంజనీరింగ్ విభాగంలోని ఉన్నతాధికారులను ప్రశ్నిస్తే తమ కార్యాలయంలో సిబ్బంది కొరత అధికంగా ఉందని పనులు అయితే నేమి బిల్లులైనా అన్ని ఆలస్యమే అవుతుందని ఏ మాత్రం తడబడకుండా తిప్పి పంపుతున్నారు. అలాగే ఇదే పనులు చేసిన వైసీపీ నాయకులకు సిబ్బంది కొరత ఉన్నా కూడా సకాలంలో బిల్లులను ఏవిధంగా చెల్లిస్తున్నారని కొంత మంది టీడీపీ నాయకులు ఇంజనీరింగ్ విభాగంలోని సంబంధిత ఉన్నత అధికారిని ప్రశ్నిస్తే మేమింతే మేము ఇలానే చేస్తాం మీకు ధైర్యం ఉంటే ఎవరికన్నా చెప్పుకోండి అని జవాబులు ప్రత్యక్షంగానే చెబుతూ ఉండడంతో విధి లేని పరిస్థితులలో పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్‌కు ఫిర్యాదు చేసేందుకు సైతం సిద్ధం అయినట్లు తెలుస్తోంది. నగరపాలక కార్పొరేషన్ సంస్థలో ఇంజనీరింగ్ విభాగం ఒక పార్ట్ మాత్రమే అయితే దీనిపై పూర్తి అధికారం నగరపాలక సంస్థ కమిషనర్‌కు ఉంటుంది అయితే ఇంజనీరింగ్ విభాగంలోని గత ప్రభుత్వ హయాంలో విధుల్లో చేరిన అవినీతి సిబ్బంది అలాగే సాధారణ సిబ్బంది సైతం సాక్షాత్తు కమిషనర్ చెప్పిన పనులు కూడా చేయలేమని కరాఖండిగా చెబుతున్నారంటే వీరి ఆగడాలు చిత్తూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో ఎలా సాగుతున్నదో అర్థమవుతుంది. ఇకనైనా నగరపాలక సంస్థ కమిషనర్ తన పూర్తి అధికారాలను వినియోగించి ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న అవకతవకలపై అక్కడి సిబ్బంది అవినీతిపై పనుల తీరుపై తక్షణ చర్యలు తీసుకోకపోతే నగరపాలక సంస్థ పరువు రచ్చ రచ్చగా మారే అవకాశం ఎంతైనా ఉంది. గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అవినీతి అక్రమాలకు పాల్పడి లక్షాధికారులుగా, చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని విలువైన ఆస్తులకు యాజమానులుగా మారిన వారి గురించి పూర్తి కథనాలతో నేటి దినపత్రిక సూర్య పాఠకుల ముందుకు తీసుకురానున్నది.

# శ్రీసిటీ కంపెనీలకు ప్రతిష్టాత్మక సీఐఐ అవార్డులు



(మొదటిపేజీ తరువాయి)

ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో గోల్డ్ అవార్డును కెల్లాగ్స్ అందుకుంది. ఇక డానియెలి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇండస్ట్రియల్ సేఫ్టీ లీడర్‌షిప్ అవార్డ్ కింద ఇంజనీరింగ్ విభాగంలో గోల్డ్ పురస్కారం సొంతమైంది. విజేతలకు అభినందనలు తెలిపిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఈ అవార్డులు భద్రతా ప్రమాణాలను పాటించడంలో ఆ పరిశ్రమల అంకిత భావాన్ని ప్రతిబింబిస్తున్నాయంటూ తన సందేశంలో తెలిపారు. భద్రత అనేది శ్రీసిటీ మూల సూత్రాల్లో ఒకటిగా పేర్కొన్న ఆయన, తమ నిబద్ధతను ఈ పురస్కారాలు మరోసారి ధృవీకరించాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి సిఐఎల్ ఎల్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఛైర్మన్ డా. మురళీ కృష్ణ, ఇతర సిఐఎల్ఎల్ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రముఖులు హాజరయ్యారు.

# పీ4 పాలసీపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి

**స్వర్ణ ఆంధ్ర ఏ2047 విజన్ మేరకు తిరుపతి జిల్లాను సంపన్న, ఆరోగ్య, సంతోషకరమైన జిల్లాగా తీర్చి దిద్దాలి**

**కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వర్ణ ఆంధ్ర ఏ2047 విజన్‌లో భాగంగా పేదరికంలేని సమాజం లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల, భాగస్వామ్యంతో పి-4 సర్వే ప్రక్రియను చేపట్టడం జరింగిందని, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ డిఆర్ ఓ నరసింహులు, సీపీఓ ప్రేమ్ చంద్‌తో కలిసి పి-4 సర్వే విధానంపై చర్చాకార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర ఏ2047 విజన్‌లో భాగంగా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం, వారి

Scan me..

జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించి సంపన్న వర్గాలు, ప్రవాస ఆంధ్రుల ద్వారా వారికి విద్య, వైద్య, ఉపాధి అవకాశాలను కల్పించి తద్వారా పేదరికం దూరం చేయడమే పి4 విధానమని లక్ష్యమని తెలిపారు. జిల్లాను సంపన్న, ఆరోగ్యకరమైన సంతోషకరమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు 15 శాతం కంటే ఎక్కువ వృద్ధిరేటును సాధించాలని తెలిపారు. అత్యంత వెనుకబడ్డ 20 శాతం కుటుంబాలకు నైపుణ్య అవకాశాలు, ఉపాధి, విద్య మరియు వైద్య రంగంలో మౌలిక వసతులు కల్పించి జీవన ప్రమాణాలు కల్పించే దిశగా పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు, సంపన్న వర్గాలు చేయూతనందించాలని కోరారు. పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదపడుతుందని తెలిపారు. స్వర్ణాంధ్ర ఏ2047లో భాగంగా 10 మార్గదర్శక సూత్రాలు అయిన సున్నా పేదరికం, ఉపాధి ,నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, రైతులు అగ్రిటెక్, ఇంధనం ఆదా చేయడం, ఉత్పత్తి పరిపూర్ణత, స్వచ్ఛ ఆంధ్ర, అన్ని రంగాలలో డీప్ టెక్, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటి ద్వారా అన్ని రంగాలలో 15 శాతం వృద్ధి సాధనతో 2047 విజన్‌లో అన్ని స్థాయిలలో జిల్లాను మొదటి స్థానంలో ఉండాలనే ఉద్దేశంతో ప్రతి సెక్టార్ పైన ఫోకస్ చేసి అభివృద్ధి సాధించే దిశగా కృషి చేయాలరు.10 మార్గదర్శక సూత్రాలలో పీ-4 పేదరిక నిర్మూలన మొదటి అంశం అని, జిల్లాలో అట్టడుగు స్థాయిన ఉన్న 20 శాతం మంది పేదలను గుర్తించడం ప్రతి ఇంటికి వెళ్లి సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా అన్ని శాఖల సమన్వయంతో సమిష్టి భాగస్వామ్యంతో సమర్థమైన ప్రణాళికలను రూపొందించి అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారిని గుర్తించి, అర్హులైన వారికి శిక్షణ స్వయం ఉపాధి పెంపొందించే దిశగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు.

సీపీఓ మాట్లాడుతూ పీ 4 సర్వే ప్రక్రియలో భాగంగా ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి లింకు ద్వారా తెలియ చేయవచ్చని తెలిపారు.పి 4 విధానం పైన వక్తలు తమ సూచనలు, అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ కి తెలియజేయగా అందరి సూచనలు సలహాల మేరకు పి-4 లక్ష్యాన్ని ముందుకు తీసుకొని అందరి సహకారం, భాగస్వామ్యంతో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ ప్రేమ్ చంద్ జిల్లా అధికారులు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం 36 వవారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, రిటైర్డ్ ఎమ్మార్వో చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, దినేష్, వెంకటరమణ యాదవ్, దినేష్, శీను, ముని చంద్ర, వెంకటేష్, దినేష్,ముని కుమార్ సాయి, చందు, మహేష్, చందు, దివాకర్, వీర మహిళలు, కవిత , శారద, గాయత్రి , బత్తేమ్మ, సుబ్బమ్మ పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం బాలాజీ కాలనీ వద్ద వెలిసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం, సాయి వ్రతం, కుంకుమార్చనలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో సికిల్ సెల్ అనీమియా పరీక్షలు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని ఎస్టి కాలనీలో సికిల్ సెల్ అని మియా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు ఈ మేరకు ఆయన స్థానిక యానాది ఇళ్లలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వ్యాధి కలవారిలో ఎర్ర రక్త కణాలు అర్ద చంద్రాకారంలో ఉంటాయన్నారు. శరీరానికి సరిపడా ఆక్సిజన్ లభించదన్నారు . రక్తహీనత కలిగి ఉంటారన్నారు ఈ జబ్బుకు చికిత్స లేదన్నారు. జీవింతాంతం రక్త మార్పిడి మందులు వేసుకోవాలన్నారు. పరీక్షలో పాజిటివ్ వచ్చిన వాళ్లకు స్విమ్స్ ప్రత్యేక ల్యాబ్‌లో నిర్ధారణపరీక్ష చేసి జీవింతాంతం ఉచితంగా రక్తమార్పిడి మందులు ఇస్తారన్నారు. తరచుగా వ్యాధులు రావడం రోజు వారి పనులు చేసుకోలేక పోవడం త్వరగా అలసి పోవడం గుండెదడ వంటివి వ్యాధి లక్షణాలు అన్నారు. వీరికి ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా ద్వారా రూ 10,000 రూపాయలు పెన్షన్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. అనంతరం ఎస్టీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బహుద్దిన్ ఏఎన్ఎం రుక్మిణి ఆశా కార్యకర్తలు స్థానిక ఎస్టీలు పాల్గొన్నారు.

## మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫరీద్ కి పవార్ అభినందన



**శ్రీకాళహస్తిఅర్బన్ మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గ %అ% వైయస్ఆర్ సీపీ మైనారిటీ సెల్ అధ్యక్షుడుగా నియమితులైన పఠాన్ ఫరీద్ ఖాన్ గురువారం జనార్ధన్ రావు జె.పవార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భగా జనార్దన్ రావు జె పవార్ మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని, వారి జీవన విధానంలో మార్పులు తేవడానికి పనిచేయాలన్నారు. పఠాన్ పరీద్ మాట్లాడుతూ పి.వి.ఆర్ కుటుంబం ఎల్లప్పుడూ మైనారిటీ సోదరులు అభివృద్ధి కోరుకుంటున్నది అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రావు జె.పవార్, రత్నం రెడ్డి, సిద్ధార్థ్ జె.పవార్ పాల్గొన్నారు. ఫోటో పరిధిని అభినందిస్తున్న పవార్ కుటుంబం

## ఆక్రమణ తొలగింపు

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామ లెక్క దాఖలు సర్వేనెంబర్ 18/2లో ప్రభుత్వ భూమి లో ఉన్న బండి బాట ఆక్రమణ జరగగా గురువారం తిరుపతి రూరల్ మండలం రెవెన్యూ అధికారులు తొలగించడం జరిగింది. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులు తెలియజేశారు.



## ఐడియా టు ఐకాన్: స్టార్ట్ అప్ గ్రోత్ స్ట్రాటజీస్" అంశంపై సెమినార్

**- ఎస్ ఎస్ ఐ ఈ - టి బి ఐ, ఎస్ పి ఎన్ వి, ఐడియా టు ఐకాన్ స్టార్ట్ అప్ గ్రోత్ స్ట్రాటజీస్ సెమినార్**
**- ఎస్ఎస్ఐ ఐఈ - టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్, ఎనీబ్లింగ్ పార్ట్నర్ ఆఫ్ జెనిసిస్ , ఎం ఎస్ హెచ్ పథకం లో భాగంగా మార్చ్ 20న సావేరి సెమినార్ హాల్లో 'ఐడియా టు ఐకాన్ స్టార్ట్ అప్ గ్రోత్ స్ట్రాటజీస్'' అను పేరుతో సెమినార్**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** హైదరాబాద్లోని ఫినామిక్స్ క్యాపిటల్ మేనేజింగ్ పార్ట్నర్ అండ్ సీఈవో-డాక్టర్ వడ్డీ సత్యనారాయణ "వాట్ మేక్స్ స్టార్టప్ ఫండబుల్" అను అంశంపై ప్రసంగించారు. ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఆర్థిక అవగాహనను గృహ ఆర్థిక నిర్వహణతో పోల్చి చెప్పారు. స్టార్టప్స్ కు - పిచ్ డెక్, ఫైనాన్షియల్ మోడల్, బిజినెస్ ఎం ఐ ఎస్, వాల్యుయేషన్ డ్యూడిలిజెన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఇన్వెస్టర్ ఎక్స్పెక్టేషన్స్, మార్కెట్ సైజ్, ట్రాక్షన్ ఎగ్జిట్ స్ట్రాటజీస్ అంశాలను చర్చించారు. హైదరాబాద్ లోని జెన్ బయోసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, సీఈవో అండ్ మేనేజింగ్ డైరెక్టర్ , డాక్టర్ పాలడుగు నాగేశ్వరరావు"డిజైన్ థింకింగ్ ఫర్ స్టార్ట్ అప్ సక్సెస్" అను అంశాన్ని వివరించారు. ఇన్నోవేటర్స్ సమస్యలను గుర్తించి దాని పరిమాణాన్ని అంచనా వేసి, వాటికి ప్రభావంతమైన పరిష్కారాలను రూపొందించాలని చెప్పారు. వెదురు ఆధారిత ఉత్పత్తులను ఎక్స్ప్లోర్ చేయాలని చెప్పారు. ముఖ్య అతిథి వైస్ ఛాన్సర్ ఆచార్య వి.ఉమ , టీ బి ఐ డీప్ టెక్ స్టార్ట్ అప్ లపై దృష్టి పెట్టాలని కోరారు. జెనిసిస్ పథకం కింద ఎంపిక చేయబడిన స్టార్టప్ లకు గ్రాంట్ ఒప్పంద పత్రాలను ఆమె అందజేశారు.గౌరవ అతిథి ఎస్ పి ఎం వివి రిజిస్టర్ ప్రొఫెసర్ ఎన్.రజిని , ఎంట్రప్రెన్యూరియల్ మైండ్ సెట్ ఆవశ్యకతను గురించి ప్రస్తావించారు. టీబీఐ సీఈవో డాక్టర్ జె సూర్యకుమార్, టీబీఐ ఆక్టివిటీస్ వివిధ పథకాలపై వివరణ ను అందించారు. ఈ సెమినార్ లో పాల్గొన్న స్టార్టప్స్/ఇన్నోవేటర్స్, విద్యార్థులు వ్యాపార నమూనా మెరుగుదల, నిధుల సేకరణ, గోటు మార్కెట్ వ్యూహాలను తెలుసుకున్నారు.

## పౌష్టికాహారంతోనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారు

**- యువతేజం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కరీముల్లా**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం పోతుమానుగుంట పోతుమానుగుంట ఎస్టి కాలనీలోనీ నిరుపేదలైన పేద విద్యార్థులకు యువతేజం ట్రస్ట్ వారిచే పౌష్టికాహారం కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువతేజ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కరిముల్లా మాట్లాడుతూ ది శందాసాని ఫౌండేషన్ హాంకాంగ్ వారి ఆర్థిక సహాయంతో పేద పిల్లలకు చదువుతోపాటు ఆరోగ్యం ఉంటేనే రాణిస్తారని 30 మంది పేద విద్యార్థులను గుర్తించి వారికి పౌష్టిక ఆహారం తిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్ లో ఎండు ఖర్జూర, ఎండు ద్రాక్ష,రాగి పిండి, శనిగుంట, బూరుగుంట్లు, రాగి బిస్కెట్స్, బిస్కెట్స్ బిస్కెట్స్ విత్ కాజు,నువ్వులుంటా,టాటాగ్లూకోస్,ఆపిల్స్, దానిమ్మ, అరటి పండ్లు, అందించారు. కౌశిక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే కిషోర్ బాలికలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ ప్రజాప్రతి ట్రస్ట్ కోఆర్డినేటర్ శ్రీ లక్ష్మీనరసింహ చారిటేబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శైలజ, పద్మజా, యువతేజం ట్రస్ట్ అధ్యక్షులు సంపత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జోగేంద్ర, సోషల్ మీడియా ఇంచార్జ్ మహేష్ కృష్ణ, వాలంటరీలు పాల్గొన్నారు, తమ పిల్లలకు పౌష్టికాహారం తిట్లు పంపిణీ చేసినందుకు దాతలకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



## టాస్క్ ఫోర్స్ సిబ్బందికి
# మెడికల్ కిట్లు పంపిణీ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** టాస్క్ ఫోర్స్ సిబ్బందికి గురువారం టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల్లో కూంబింగ్ కు వెళ్లే సిబ్బంది జంతువులు,రాళ్లు లాంటి వాటివల్ల గాయాలకు లోనవుతూ,.కొన్ని ప్రాంతాల్లో జారిపడటం వల్ల కండరాలు,ఎముకలకు గాయాలవుతుంటాయని తెలిపారు. వారి కోసం టాబ్లెట్లు,పెయిన్ జెల్, ఓఆరెస్,ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, మోకాలి కేప్ లు, బెల్టులు,పెయిన్ జెల్ లు,సర్జికల్ డ్రెస్సింగ్ బ్యాండేజీలతో పాటు 15 రకాల మెడిసన్లను అందజేయడం జరిగిందన్నారు. తరువాత ఆయన సిబ్బంది తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వాటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్, డిఎస్పీలు జె.బాలిరెడ్డి, వీ.శ్రీనివాసులు రెడ్డి, ఎండీ షరీఫ్,ఆర్ఐ సాయి గిరిధర్, సీఐ సురేష్ కుమార్,ఎస్ఐ రఫీ,ఏసీఎఫ్ జె.శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ మురళీకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.త



## నాయుడుపేటలో ఉరుసు కు ఏర్పాట్లు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ హజరత్ అమీర్ షావలి 74వ గంధమహోత్సవాన్ని పురస్కరించుకొని దర్గా వద్ద ఇరు వర్గాల కమిటీ సభ్యులు సంయుక్తంగా గ్రంథ మహోత్సవం ఉరుసు కు సంబంధించిన బ్యానర్,గోడపత్రికల ను గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9ఏళ్ల అనంతరం మాజీ %ఖఎఓ% చెర్మాన్ సిరసనంభేటీ వియబాస్కర్ రెడ్డి సహకరంతో కమిటీ గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నెలవల విజయ్ శ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, గ్రంథ మహోత్సవ ఉరుసు కమిటీ సభ్యులు నెలవల రాజేష్, షేక్ రఫీ, ఉయ్యాల ప్రవీణ్ సారధ్యంలో గ్రంథ మహోత్సవం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ముందుగా బ్యానర్ ఆవిష్కరించి బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఏప్రిల్ 3వతేది రాత్రి గంధమహోత్సవం, 4 వతేది సినీ పాటకచేరి,5వతేది అన్నదానం,జబర్దస్త్ టీమ్ స్కిట్ లు ఉంటాయని తెలిపారు.భక్తులు మ్రొక్కులు తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాధుల యతి,లక్ష్మీపతి,రషీద్,కాలేష కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

